సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 05 నవంబర్ 2024 : పేజీలు 8

# అన్న క్యాంటిన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా



మైదుకూరు, మేజర్‌న్యూస్ :మైదుకూరు పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డులో సోమవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్న క్యాంటిన్‌ను ప్రారంభించారు. పేదల పక్షాన ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2019లోనే ప్రారంభంచడం జరిగింది. దీనిని జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. అప్పట్లో 40 లక్షలు నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రస్తుం ఏర్పడిన కూటమి ప్రభుత్వం లో ప్రతి నియోజకవర్గంలో అన్న క్యాంటిన ప్రారం భిస్తున్నామన్నారు. రోజు ఉదయం 350 మందికి, మధ్యాహ్నం 500 మందికి, సాయంత్రం మందికి ఈ సదుపాయం కల్పించడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, దేవస్థాన ఛైర్మన్ ఆకుల క్రిష్ణయ్య, ధనపాల జగన్, కమీషనర్ యం. శ్రీనివాసుల రెడ్డి, కౌన్సిలర్ నాగేశ్వరి, సునిత, మాజీ సర్పంచ్ బి.ఎన్. శ్రీనివాసులు, పట్టణ ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సార్.. మా భర్త ప్రాణాలు కాపాడండి...!

## గుండె నొప్పిగా స్విమ్స్‌లో చేరిన నా భర్త..
## ఆరోగ్యశ్రీ చెల్లదంటూ వైద్యసిబ్బంది.. ఇక్కడ డబ్బులు కడితేనే వైద్యం..





బద్వేలు, మేజర్‌న్యూస్ : కట్టుకున్న భర్త గుండె నొప్పితో విలవిలలాడుతుంటే గుండె తరుక్కుపోతుంది తాళి కట్టిన భర్త అర్ధాంతరంగా తల తిరుగుతుంది గుండె నొప్పిగా ఉందని చెప్పడంతో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నదని భరోసాతో తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రి నందు చేర్చేందుకు వెళ్లినా గృహానికి చేదు అనుభవం ఎదురైది. అక్కడ సిబ్బందికి పేదవాని ప్రాణాల కంటే డబ్బులకే ప్రాముఖ్యత ఇవ్వడం సమంజసమా అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందిస్తామని ఒక ప్రక్క చెబితే అందుకు విరుద్ధంగా స్విమ్స్ ఆసుపత్రి సిబ్బంది ఆరోగ్యశ్రీ చేల్లదంటూ వారి వద్ద ట్రీట్మెంట్ కోసమనిడబ్బులు కట్టించుకోవడం దారుణమని పలువురు పేర్కొన్నారు. వివరాలు దగ్గరికి బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సుమిత్ర నగర్ కు చెందిన పద్మావతి సోమవారం నేటి సూర్య ప్రతినిధితో ఫోన్లో మాట్లాడుతూ మాది చాలా పేద కుటుంబమని మా ఆయన ఆటో నడుపుకొని వచ్చే సంపాదనతో మా కుటుంబాన్ని జీవనం సాగిస్తుండే వారమని సంపాదన లేని రోజు పూట గడవడమే కష్టమని బాధను వ్యక్తం చేశారు.గత కొద్ది సంవత్సరాల కిందట ఆయన అనారోగ్య పాలు కావడంతో ఉపాధినిచ్చే ఆటోను కూడా అమ్మేశామని ప్రస్తుతం మా జీవనం సాగడం కష్టతరంగా ఉందని ఉన్నట్లుండి మా ఆయనకు గుండెల్లో నొప్పిగా ఉందని చెప్పడంతో పట్టణంలోని వాళ్ళ ఆసుపత్రిలో వైద్యం చేయించిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో పలువురు సూచనల మేరకు తిరుపతిలోని సిమ్స్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ కార్డు ఉచితంగాచూస్తారు అని అక్కడికి వెళ్ళమని తెలపగా శుక్రవారం ఆసుపత్రి దగ్గరికి వెళ్లగా సిబ్బంది తన ఆరోగ్య శ్రీ చల్లదంటూ డబ్బులు ఉంటేనే వైద్యం చేస్తామని కళాఖండిగా చెప్పడంతో నా దగ్గర 8లో

# పెద్దసారు అలా... ఇక్కడ ఇలా...



**డబ్బు కడితేనే ఇసుక ట్రాక్టర్లు ముందుకు !**

**అనధికార వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులు పట్టించుకోని అధికారులు**

**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఇసుక రీచ్ నిర్వాహకులు**



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ పెద్దసారేమో స్థానిక అవసరాల కోసం ట్రాక్టర్లతో ఇసుక ఫ్రీగా తీసుకుని వెళ్ళొచ్చని ఆదేశాలు ఇస్తారు, ఇక్కడ రీచ్ నిర్వాహకులు ఏమో డబ్బులు కడితేనే ఇసుక ట్రాక్టర్లు రీచ్ లో నుంచి బయటికి వెళ్తాయని అడ్డుకుంటారు, అధికారులేమో పట్టించుకోకుండా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారికి వంద పాడుతారు. మరి ఇదేమి ఇసుక పాలసీనో, ఇదే మీ ఆదేశాలో అర్థం కాక ట్రాక్టర్లలో స్థానిక అవసరాల కోసం ఇసుక తీసుకువెళ్లేవారు ప్రశ్నిస్తున్నారు. సోమవారం పెనగలూరు మండలం చెయ్యేరు పరిసర ప్రాంతాల్లో నది ఒడ్డున ఉన్నటువంటి ఓబిలి గ్రామ పంచాయతీలలోని గ్రామస్తులు తమ సొంత అవసరాల నిమిత్తం ఇసుకను రవాణా చేసుకొనుటకు వీలు లేకుండా అడ్డగోలు సమాధా నాలు చెబుతూ ఇసుక పాయింట్లు రీచ్ లు ఏర్పాటు చేసినప్రైవేటు వ్యక్తులు రవాణా గేట్ పాయింట్ అంటూ డబ్బులు కట్టే వెళ్లాలని జెసిబిలు అడ్డంపెట్టి బెదిరించడం, పక్కనుండి కూడా వెళ్లకుండా గాడి తీసేయడం చూస్తుంటే మరి ప్రభుత్వం చెప్పిన దేమిటి ఇక్కడ జరుగు తున్నది ఏమిటి, అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నలు తలెత్తక మానవు. నదిలో రోడ్డు వేశామనీ, ఈ రోడ్డులో ఇసుక తీసుకు వెళ్లా లంటే ఇసుకకు రెండింటికి డబ్బులు చెల్లించవలసిందేనని గ్రామస్తు లతో వాగ్వాదానికి దిగుతున్నారు. దీనితో గ్రామస్తులు మా ఊరి నదిలోని ఇసుకను మేము తీసుకొని వెళ్తామని వెళ్తుండగా జెసిబి ని సైతం అడ్డుగా ఉంచి ఎలా వెళతారు నగదు కట్టవలసిందేనని లేదా ఇసుక దింపి వెళ్లాలని వారిపై దౌర్భాషలాడుతూ. వాగ్వాదానికి దిగా రు. మరి ఇసుకను సదరు వ్యక్తులకు ప్రభుత్వం అమ్మివేసిందో లేఖ ఇతర వ్యక్తులు సమీప గ్రామ ప్రజలు తమ సొంత అవసరాలకు కూడా ట్రాక్టర్ల ద్వారా ఇసుక తీసుకువెళ్తే డబ్బులు వసూలు చేయమని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయో తెలియదు కానీ కొందరు మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇసుక పాయింట్లు వద్ద రెవెన్యూ సిబ్బంది ప్రభుత్వమునకు సంబంధించిన వ్యక్తులు లేకపోవడంతో గ్రామస్తులు పల్లె ప్రాంతాలలోని ప్రజలు సొంత అవసరాలకు సైతం ఇసుకను తరలించుకోవాలంటే ఇబ్బందులకు గురవు 4లో

# నరసింహ ప్రసాద్ ఇంటికి విచ్చేసిన హోం మంత్రి అనిత

## సాదరంగా స్వాగతం పలికిన కుటుంబ సభ్యులు
## కుటుంబ సభ్యుని ఇంటికి వచ్చినందుకు ఆనందంగా ఉందన్న హోం మంత్రి





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ ఇద్దరు డైనమిక్ లీడర్లు ఒక్కచోట దర్శనమిచ్చారు. అది కూడా ఆంధ్రప్రదేశ్ లేడీ హోం మినిస్టర్ అనిత సోమ వారం యంగ్ డైనమిక్, మాటలతో అపోజిషన్‌ను ఆటాడుకునే టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్య క్షులు పంతగాని నరసింహ ప్రసాద్ నివాసానికి విచ్చేయ డంతో తిరుపతిలో సందడి వాతావరణం నెలకొంది. అలా ఇంటికి విచ్చేసిన హోం మంత్రిని పంతగాని సాద రంగా ఆహ్వానించి ఘన స్వాగతం పలికారు. అనంతరం తమ కుటుంబ సభ్యులను పరిచయం చేసి కుటుంబ విషయాలతో పాటు, యోగక్షేమాలు, పలు సమస్యలపై ఆమెతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ టిడిపిలో తన సొంత కుటుంబ సభ్యురాలుగా భావిం చే ఆంధ్రప్రదేశ్ హోమ్ మినిస్టర్ అనిత తన ఇంటికి రావడం ఎంతో ఆనందంగా ఉందని, రాజ కీయాలలో ఒక మహిళగా ఉండి ఎటువంటి ఆటు పోట్లనైన ఎదు ర్కొని నిలబడ్డ ఆమె ధైర్యానికి తాను పెద్ద అభిమానినని, అందుకే అలాంటి మంచి డైనమిక్ లీడర్ తన ఇంటికి రావడం, తమ కుటుంబ సభ్యులతో కలిసి సమయాన్ని గడపడం ఆనందంగా ఉందన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు హోం మంత్రి అనిత అనేక ఇబ్బం దులు ఎదుర్కొన్నారని, ఆమెతోపాటు తాను కూడా వైసిపి ప్రభుత్వ బాధితుడినేనని అందుకే ఆమె మా ఇంటికి వచ్చి మా ఆతిథ్యం స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు.

**పంతగాని కుటుంబం నా సొంత కుటుంబం : అనిత**

టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ కుటుంబం తన సొంత కుటుంబం లాంటిదని, టిడిపి ప్రతిపక్షంలో 4లో





## దోమల నివారణ కొరకు ఆయిల్ బాల్స్ విడుదల

### సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య




సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం మండలం కోవరంగుట్టపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బలపనూరు గ్రామములో నీరు నిలిచిన ప్రదేశంలో దోమల నివారణ కోసం ఆయిల్ బాల్స్ వదిలినట్లు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆదేశాలు ఇవ్వడంతో ఇందుకోసం అవసరమైన ఆయిల్ బాల్స్ తయారు చేయించినట్లు తెలిపారు. సోమవారం బలపనూరులో ఆయిల్ బాల్స్‌ను మురుగు నీటి కుంటల్లో, వర్షపు నీరు చేరే ప్రదేశాల్లో వైద్య సిబ్బందితో వేయించినట్లు తెలిపారు. నీరు నిలిచిన ప్రదేశాల్లో, పెద్ద పెద్ద మురికి కాలువలో దోమల నివారణ చర్యల్లో భాగంగా దోమల లార్వా (గుడ్డు)ని నివారించేందుకు ఆయిల్ బాల్స్ విడుదల చేస్తున్నామని. ఇలా చేయడం వల్ల ఆయిల్ బాల్స్ నుండి ఆయిల్ అనేది విడుదల అయ్యి దాని యొక్క చమురు నీటి పైన ఒక చిన్న పొర లాగా ఏర్పడి దోమల యొక్క లార్వా పుట్టుక దశలోనే తొలగించ బడుతుందని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా, చెత్తా చెదారం మురికి కాల్వలో ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలన్నారు. తద్వారా ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా తమను తాము కాపాడుకోవచ్చు అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త గంగా దేవి, ఆశా కార్యకర్తలు శివ కామేశ్వరీ, శైలజ, రామాంజనమ్మ, సుదేష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

## నైపుణ్య గణనపై శిక్షణ తరగతులు



యర్రగుంట్ల మేజర్‌న్యూస్ : సోమవారం నామస్థానిక మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్ లో సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణన మీద శిక్షణా తరగతులు జరిగాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యములో జరిగాయి. ఈ సర్వే లో 18 నుండి 59 ఏళ్ళ వయస్సు వారి వివరాలు అనగా వారి విద్యార్హతలు , సామాజిక,ఆర్థిక స్తిగతులు , ప్రస్తుతము ఉపాధి వివరాలు, నైపుణ్యాలు తదితరలాకు సంబంధించి 25 రకాల ప్రశ్నలకు సమాచారము సేకరించాలని తెలిపారు. వారి ఉద్యోగ అనుభవము , ఉద్యోగ ఆసక్తి తదితర వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమమునకు ఈ.ఓ.పిఆర్.డి. రంతుల్లయ్య, ఏ.ఓ.యస్.త్రిమూర్తి రెడ్డి , పంచాయతీ కార్యదర్శుల వారు పాల్గొన్నారు.

## జైఎన్‌టియు వైస్ ప్రిన్సిపాల్‌గా కె. శేష మహేశ్వరమ్మ



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ కే.శేష మహేశ్వరమ్మ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో స్థానిక జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ జీ.వీ.సుబ్బారెడ్డి స్థానంలో నేడు ప్రొఫెసర్ కే.శేష మహేశ్వరమ్మ బాధ్యతలు స్వీకరించారు.ప్రొఫెసర్ జీ.వీ.సుబ్బారెడ్డి జేఎన్టీయూ అనంతపురం ఓటిపిఆర్ఐ డైరెక్టర్ గా స్థాన చలనం అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు



ముద్దనూరు, మేజర్‌న్యూస్: కార్తీక మాసం మొదటి సోమవారం మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. కార్తీక మాసం మొదలైన తర్వాత వచ్చిన మొదటి సోమవారం కావడంతో, సోమవారం చేసే పూజలకు ప్రత్యేక విశిష్టత ఉన్న కారణంగా, మండల వ్యాప్తంగా భక్తాదులు ఉదయం నుంచే శివదేవునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ప్రాచీన చరిత్ర కలిగిన బొందల కుంట శివాలయం భక్తులతో కిక్కిరిసి పోయింది. ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి సతీ సమేతంగా ఇక్కడికి విచ్చేసి శివ దేవునికి అభిషేకం చేసి పూజలను సమ ర్పించారు. పురాతన చరిత్ర కలిగిన ఈ శివాలయం ఆలయంలో శివనామస్మరణ చేస్తూ భక్తులు పూజలు సమర్పించారు. ఇది ఇలా ఉండగా ముదునూరు పట్టణంలోని శివాలయంలో వేకువ జాముననే శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. పలుచోట్ల నుంచి భక్తాదులు క్కడికి విచ్చేసి, కార్తీక సోమవారం సందర్భంగా ఇక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనేకమంది శివ భక్తులు మండలంలోని శివాలయాలకు చేరుకొనడంతో ఆయా ఆలయాలు భక్తాదులతో నిండిపోయాయి, ఈ సందర్భంగా అనేకమంది బకాదులు అభిషేకాలు, ప్రత్యేక పూజలు తదితర పూజా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.

## మసీదువీధి రోడ్డులో కంపచెట్లను తీయించిన కలసపాడు ఎస్.ఐ



కలసపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కలసపాడు లోని బస్సు సెంటర్ వెనుకవైపు మజీద్ కు వెళ్లే దారిని సోమవారం కలసపాడు ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో చెట్లను చెత్తను తొలగించి రోడ్డుకు ఇరువైపుల శుభ్రం చేయించారు. కలసపాడులో బాధ్యతలు చేపట్టినప్పటి నుండి మండలంలోని గిద్దలూరు ప్రధాన రోడ్డు కిరు వైపులా ఉన్న కంపచెట్లను పలు సేవా కార్యక్రమాల గురించి చర్చించి వాటికి పరిష్కారం చేయడంలో ఎంతో కృషి చేశారని పలువురు అభినందిస్తున్నారు. మసీదు రోడ్డు శుభ్రం చేసిన ఎస్ఐ చిరంజీవిని స్థానికులు ముస్లిం మైనార్టీ నాయకులు ప్రజలు ఎస్సై సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగన్న కానిస్టేబుల్ నారాయణరెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోమేశ్వరునికి కార్తీక మాస పూజలు



రాజుపాళెం, మేజ ర్‌న్యూస్: పురాతన టంగుటూరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ సోమేశ్వర స్వామికి మొదటి సోమవారం కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు స్వామివారికి పంచామృత అభిషేకం పార్వతి దేవి అమ్మవారికి కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నైపుణ్య గణన సర్వేపై శిక్షణ




చాపాడు, మేజర్‌న్యూస్ మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి వీర కిషోర్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణన సర్వేపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా 15 నుండి 59 ఏళ్ళ వయస్సున్న వారి యొక్క విద్యార్హతలు , సామాజిక,ఆర్థిక స్తితిగతులు , ప్రస్తుతము ఉపాధి వివరాలు, నైపుణ్యాలకు సంబంధించి 25 రకాల ప్రశ్నలకు సమాచారము సేకరించాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. వారి ఉద్యోగ అనుభవము , ఉద్యోగ ఆసక్తి తదితర వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఈ శిక్షణా తరగతుల యందు సర్వే చేయవలసిన విధానమును లక్ష్మీపేట మరియు చిన్నగురువలూరు డిజిటల్ అసిస్టెంట్ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రాధాకృష్ణ వేణి, సచివాలయ సిబ్బంది, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా నైపుణ్య గణన



రాజుపాళెం,మేజర్ న్యూస్: గ్రామాల్లో ప్రతి కుటుంబం లో నైపుణ్య అభివృద్ధి గణనను సజావుగా నిర్వహించాలనిఇం చార్జి ఎంపీడీవో షాకిర్ అలీ ఖాన్ సూచించారు సోమవారం మండల పరిషత్తు సభ భవనంలో మండల స్థాయి నైపుణ్య గణన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశంలో షాకిర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఇచ్చిన ఫార్మేట్ ప్రకారం నైపుణ్యగణన పూర్తి చేయాలన్నారు ప్రతి ఇంటింటా ఈ సర్వే చేయాలన్నారు నైపుణ్య గణన మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ సర్వే వివరాలను ఎలా పొందుపరచాలనే అంశంపై వివరించారు ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముద్దనూరులో ఇంటింటా నైపుణ్య గణన కార్యక్రమం



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు ఎంపీడీవో కార్యాలయంలోని సభా భవనంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో " ఇంటింటా నైపుణ్య గణన, యువత భవితకు భరోసా" అనే మండల స్థాయి శిక్షణా కార్యక్రమం జరిగినట్లు ముద్దనూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు.యువతలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసి దేశ భవితకు పునాదులు వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వినూత్న కార్యక్రమంగా అభివర్ణించారు. మండలములోని 12 సచివాలయాల మొత్తం ఉద్యోగులు 118 మంది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఏపీ ఎస్ ఎస్ డి సి ట్రైనర్ రాజగోపాల్ రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్లు నాగేంద్ర బాబు, సాయిలత సర్వేపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్డి వీరభద్రుడు, పరిపాలన అధికారి పరిపూర్ణ అరుంధతి పాల్గొనడం జరిగిందని వివరించారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు




ములకలచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని రామాపురంలో ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మహా శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రారంభం కావడం.. మొదటి కార్తీక మాస సోమవారం పురస్క రించు కొని ఆలయంలో నోముల పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వ హించినట్లు ఆలయ అర్చకులు వరుణ్ తెలిపారు. పూజా కార్య క్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త ఆనంద్ కిషోర్ భక్తులకు సౌకర్యాలు కల్పనతో పాటు స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాల కోసం పంపిణీ చేసే కార్యక్రమాన్ని కొనసాగించారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన బొలెరో వాహనం



కదిరి, మేజర్ న్యూస్: తమిళనాడులోని అరుణాచలంకు స్వామి వారిని దర్శించుకుని బొలెరో వాహనంలో తిరిగి వస్తుండగా ములకల చెరువు మండల కేంద్రంలోని రైల్వే గేట్ సమీపాన సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ప్రమాదానికి గురైన సంఘటన చోటుచేసుకుంది. సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన వారు ప్రమాదంలో గాయపడినట్లు పోలీసులకు తెలిపారు. ఎస్సై గాయిత్రి, పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ప్రమాదంలో గాయపడిన వారిని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో బొలెరో వాహనము నుజ్జు నుజ్జు అయినట్టు తెలిపారు

# నైపుణ్య గణన - 2024 మండల స్థాయి శిక్షణ కార్యక్రమము




రామసముద్రం మేజర్ న్యూస్: రామసముద్రం మండలంలో మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నైపుణ్య గణన 2024 శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏవో గౌస్‌బాషా ఆధ్వర్యంలో రామ సముద్రం సచివాలయ వన్ డిజిటల్ అసిస్టెంట్ రెడ్డి రాణి, మూగవాడి సచివా లయ డిజిటల్ అసిస్టెంట్ అయ్యప్ప, జిల్లా స్థాయిలో శిక్షణ తీసుకువచ్చి మం డల స్థాయిలో వీరికి శిక్షణ ఇచ్చారు వారు మాట్లాడుతూ సర్వే నందు 15 నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుండి సమగ్ర డేటాను తీసు కోవడం జరుగుతుంది అన్నారు. దీని ద్వారా ప్రాంతీయ ఇండస్ట్రీకి అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ఉపయోగ పడుతుందని తెలియజేశారు. గ్రామ సచివాలయాలు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇతర శాఖల సిబ్బంది. స్కిల్ సెన్సస్ సెర్వేలో పాల్గొంటారు. రామసముద్రం మండలంలోని ప్రజలు ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ సచివాలయ సిబ్బందికి సహకరించాలని కోరారు. మండలం అభివద్ధిలో నైపుణ్య గణన గణాంకాలు ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఈ కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు గణనీయంగా పరివర్తన చెందుతాయాన్నరు. భవిష్యత్తులో వచ్చే మార్పులకు అనుగుణంగా యువత వారి నైపుణ్యాలను అభి వృద్ధి చేసుకుని ఉద్యోగాలు పొందడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న నైపుణ్య గణనను (స్కిల్ సెన్సస్)ను సచివాలయ సిబ్బంది పారదర్శ కంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు ఎంఈఓ - 2 ఆంజనేయులు, నవీన్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్, ఆర్డబ్ల్యు సిఏరియాజ్ అలీ పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సంతాన నేలమల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ ఏకగ్రీవం

**- అధ్యక్షుడిగా బీదం గురునాథ్ యాదవ్ నియామకం**



మదనపల్లె,మేజర్‌న్యూస్ : సిటీఎం పంచాయతీ, రేగడి గొల్లపల్లి వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ సంతాన నేలమల్లేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక సోమవారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఇందులో భాగంగా ఛైర్మనుగా బీదం గురునాథ్ యాదవ్, గౌరవ అధ్యక్షులు బీదం మల్లయ్య, వైస్ ఛైర్మన్ రెడ్డెప్ప రెడ్డి, కార్యదర్శి మల్లికార్జున రెడ్డి, కోశాధికారి రాజన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 200 మంది సభ్యులు ఉన్న ఈ ఆలయ కమిటీ ఎన్నిక ప్రశాం తంగా జరిగింది. ఈనెల 15వ తేదీన ఆలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం నిర్వహించాలని తీర్మానించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బీదం గురునాథ్‌యాదవ్ మాట్లాడుతూ సంతాన నేలమల్లేశ్వర స్వామి ఆశీస్సులు,కమిటీ సభ్యుల సహకారంతో అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే ఆలయాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని, నూతన కమిటీ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశాడు.ఆ పరమేశ్వ రుడికి సేవ చేసుకునే అవకాశం ఈ రూపంలో తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అధ్యక్షుడిగా తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అక్కులప్ప, సుధాకర్, రామయ్య, శ్రీకాంత్, రాజా, చంద్రశేఖర్, నంద గ్రామప్రజలు పాల్గొన్నారు.

# రైళ్ల పునరుద్ధరణ, కొత్త రైళ్ల కోసం వినతి



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ కోవిడ్ సమయంలో నిలిచిన రైళ్లను పునరుద్ధరించడంతో పాటు కొత్త రైళ్లను నడపాలని డి ఆర్ యు సి సి మాజీ సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి కోరారు. పలు రైల్వే అభివృద్ధి పనులు, వాటిపై అధ్యయనం చేసేందుకు తిరుపతికి వచ్చిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ బృందాన్ని తల్లెం భరత్‌కుమార్ రెడ్డి సోమవారం కలిశారు. తిరుపతి తాజ్ హొటల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పలు ప్రతిపాదనలు కమిటీ ముందుంచారు. కరోనా రాక ముందు రాజంపేటలో నిలుపుతున్న రైళ్లను, ఈ కార్తీక మాసం నుంచి సంక్రాతి వరకు అయ్యప్ప దీక్ష చేపట్టే స్వాములను పరిహాణలోకి తీసుకుని కన్యాకుమారి రైలును ఆపాలని శబరిమలకు ప్రత్యేక రైళ్ళను నడపాలని డిఆర్‌యుసిసి మాజీ సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఎంపీ మిథున్ రెడ్డి ఆదేశానుసారం తిరుపతిలో రైల్వే జనరల్ మేనేజర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

# హర హర మహాదేవ శంభో శంకర



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలంలోని కార్తీకమాసం సందర్భంగా మొదటి సోమవారం కావడంతో మండలంలో ఉన్న శివాల యాలలో శివనామ స్మరణతో మారుమోగిన శివాలయాలు కనుమలోపల్లె గ్రామ సమీపాన వెలసిన నీలకంతేశ్వర స్వామి దేవాలయము నందు ఉదయము స్వామివారిని ప్రత్యేక అలంకరణతో స్వామివారి అలంకరించి వచ్చిన భక్తులకు దర్శనం ఇచ్చారు వంతటి పల్లె గ్రామ సమీపాన ఉన్న నిత్యపూజ కోనలో వచ్చిన భక్తులకు శ్రీ నిత్య పూజ స్వామి దర్శనం ఇచ్చారు సిద్ధవటం సమీపాన కపిలేశ్వర స్వామి కోన నందు స్వామివారిని దర్శించుకున్న భక్తులు మండలంలోని పలు పలు శివాలయంలో శివనామస్వామితో మారుమోగిన శివాలయాలు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాటిల్ పై ఉన్న రేటును మాత్రమే చెల్లించండి

**ఈఎస్. మధుసూదన్**



రైల్వేకోడూరుమేజర్ న్యూస్ (రూరల్) రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మద్యం షాపులను నూతనంగా ఏర్పాటు చేసిన విషయం విదితమే. అయితే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఛీప్ బాటిల్ మాత్రమే 99రూపాయలకు మాత్రమే దొరుకుతుందని, మిగతా మద్యం బాటిల్ పై ఉన్న ధరను మాత్రమే మద్యపాన ప్రియలు చెల్లించాలని అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ సూపరిండింట్ మధుసూదన్ తెలిపారు. సోమవారం స్థానిక మద్యం షాపుల దూరాన్ని ఆయన సంబంధిత స్థానిక సీఐ తులసితో కలిసి పరిశీలించారు. పాఠశాలలో దేవాలయాలకు ప్రభుత్వ నిర్ణయించిన దూరాన్ని బట్టి షాపులను ఏర్పాటు చేసుకోవాలని షాపు యజమానులకు సూచించారు. ఆర్ఎస్ రోడ్డులోని స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఉన్న షాపును పూర్తిగా తొలగించాలని అందులో పాఠశాలలకు కాలేజీలకు దగ్గరగా ఉండడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యతిరేకమని అన్నారు. ఈ షాపును ఒంటెల సిద్ధయ్య కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. షాపు యజమానులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని అన్నారు. ఈ నెల 7వతేదీ లోపల పర్మినెంట్ లైసెన్స్‌లను అందజేస్తామని అన్నారు. ప్రధాన రహదారికి కనపడకుండా మద్యం షాపులను ఏర్పాటు చేయాలని ఈ విషయాన్ని మద్యం యజమానులకు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు.

# 14న మాదిగల ఆత్మీయ సమ్మేళన మహాసభ



మదనపల్లె : మదనపల్లె పట్టణంలో ఈనెల 14న మాదిగ ఆత్మీయ సమ్మేళన మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జాతీయనేత నరేంద్రబాబు మాదిగ పేర్కొన్నారు.సోమవారం స్థానిక ది మదనపల్లె ప్రెస్‌క్లబ్ నందు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాదిగ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నరేంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నిర్వహించే మాదిగ ఆత్మీయ సమ్మేళన మహాసభకు మాదిగల ముద్దుబిడ్డ మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు.ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం సుమారు 30 ఏళ్లుగా ఎన్నో ఉద్యమ పోరాటాలు చేశారన్నారు. తెలంగాణలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ మహాసభకు దేశప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరై వర్గీకరణకు సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారన్నారు.అంతటి మహాశక్తి మందకృష్ణ మాదిగ మదనపల్లెకు విచ్చేయడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి రామకృష్ణ,జిల్లా అధ్యక్షులు రవీంద్రలు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ మహాసభను విజయవంతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.మాదిగలు సైనికుల్లా పనిచేసి మహాసభను జయప్రదం చేయాలంటూ నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వాసు, రాజా, నరసింహులు, తిరుపాల్, చౌడప్ప, ప్రతాప్, మురళీ, చిన్నా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత్ ఫర్టిలిటీ సెంటర్ వారిచే సాఫల్య శిబిరం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : చెన్నైలోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రి ప్రశాంత్ ఫర్టిలిటీ సెంటర్,మదనపల్లి పట్టణం,సొసైటీ కాలనీలోని శ్రీదేవి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 9,10 తేదీల్లో ఉచిత సంతాన సాఫల్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ సంహిత మోటూరి తెలియజేశారు.సొసైటీ కాలనీలోని ప్రముఖ డాక్టర్ శ్రీదేవి నివాసగృహంలో డాక్టర్ సంహిత మోటూరి ఈ ఉచిత సంతాన సాఫల్య శిబిరంపై వివరాలను వెల్లడించారు.చెన్నై నగరంలోని ప్రశాంత్ ఫర్టిలిటీ సెంటర్, మదనపల్లిలోని శ్రీదేవి హాస్పిటల్ సంయుక్తంగా ఈనెల 9,10 తేదీల్లో సంతానం లేని దంపతులకు ఉచితంగా స్కానింగ్,వీర్య పరీక్షలు,కౌన్సిలింగ్,సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ టెక్నాలజీతో అనుభవం ఉన్న స్పెషలిస్టులు,డాక్టర్లు ఈ వైద్య శిబిరంకు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.సంతానం లేనివారు ఈ ఉచిత వైద్య శిబిరానికి హాజరై చెన్నై నగరం నుండి వచ్చే స్పెషలిస్టులు తెలిపే సూచనలు,సలహాలు పొందాలని సూచించారు.సంతానం ఎందుకు పుట్టలేదో డాక్టర్లు తల్లిదండ్రులకు సూచిస్తారని పేర్కొన్నారు.ఏదైనా సమస్య ఉంటే వారికి పిల్లలు కలిగేలా చెన్నైలోని ఫర్టిలిటీ సెంటర్,మదనపల్లి శ్రీదేవి హాస్పిటల్ ద్వారా ప్రత్యేకంగా ట్రీట్మెంట్ ఇస్తున్నట్లు డాక్టర్ సంహిత మోటూరి వెల్లడించారు. మరిన్ని వివరాలకు 8639140686,7337040686 నెంబర్లకు సంప్రదించాలని ఆమె తెలియజేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో నాణ్యతే ప్రామాణికం

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రజల సమస్యల పరిష్కారంలో నాణ్యతే ప్రామాణికం కావాలి, అర్జీదారుల సమస్యలను అత్యంత నాణ్యతగా పరిష్కరించినప్పుడే ప్రజలకు మనపై విశ్వాసం కలుగుతుందని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జేసి ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో మధుసూదన్ రావు, ఎస్డిసి రామసుబ్బయ్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అర్జీదారుల సమస్యలను ఎప్పటికప్పుడు వేగవంతంగా పరిష్క రించాలన్నారు. సమస్య వచ్చిన మరుసటి రోజు క్షేత్ర స్థాయికి వెళ్లి విచారణ చేయాలన్నారు. అర్జీదారులతో కలిసి ఫోటో దిగాలని, సమస్యను విచారణ చేయాలన్నారు. ఏదైనా నోటీసు ఇవ్వాల్సిన అవసరం ఉంటే నోటీసు ఇచ్చి గడువు తర్వాత ఆ సమస్య తమ పరిధిలో ఉంటే తప్పని సరిగా పరిష్కరించాలన్నారు. ఒకవేళ పైస్థాయికి వెళ్లాల్సి ఉంటే ఆ విషయాన్ని అర్జీదారుకు స్పష్టంగా వివరించి తగిన ఎండార్స్మెంట్ ఇచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తుల గురించి మండల తాసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మండలానికి సంబంధించి ఎన్ని వచ్చాయి, ఎప్పుడు వచ్చాయి, ఫీల్డ్‌కు వెళ్ళారా, విచారణ చేశారా, నోటీసులు ఏమైనా ఇచ్చారా, తదుపరి ఎలాంటి చర్యలు తీసుకున్నారు తదితరాలలో తాసిల్దారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా మండల తాసిల్దారులు, డివిజన్ స్థాయిలో ఆర్డిఓలు ప్రాధాన్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అందిన దరఖాస్తులలో మూడు రోజుల్లోపు పరిష్కరించాల్సినవి ఇంకను 47 దరఖాస్తులు ఉన్నాయని ఇందుకు గల కారణాలను ఆయా మండల తాసిల్దార్లను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. జిల్లా అధికారులందరూ కూడా వారి శాఖలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

# సమస్యల పరిష్కారమే ముక్కా వారి ధ్యేయం

## ముక్కా సాయి వికాస్ రెడ్డి



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ (రూరల్) రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రజా సమస్యలకు నిత్యం పరిష్కారమే ధ్యేయంగా ముక్కా కుటుంబం పనిచేస్తున్నదని రైల్వేకోడూరు టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అన్నారు. సోమవారం రైల్వేకోడూరు మండలంలోని వెంకటరెడ్డి పల్లి పంచాయతీ గిరిజన కాలనీలో యానాదుల, గ్రామ చివరి ప్రాంతంలో ఉన్న పేదవారి సమస్యల పట్ల ఆయన ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అందరికీ అందుబాటులో ఉండే విధంగా సమస్యలను పరిష్కారం చేసేందుకు శ్రీకారం చుట్టినట్లు ఆయన అన్నారు. ఎంతోకాలంగా జరిగిన గ్రామాలలో సమస్యలు మిగిలిపోయాయని గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు సమస్యలను తెలిపిన వారికి, అక్కడక్కడే పరిష్కరించడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ప్రాంతాల్లో ఉన్న దళిత బడుగు బలహీనవర్గాలు ఎస్టీల సమస్యలపై ప్రతి సోమవారం ఒక గ్రామాన్నించుకొని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వం మాదిరి కాకుండా ప్రస్తుత ఉమ్మడి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పనిచేస్తుందని అన్నారు. గ్రామాలలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జ్వరాలు మౌలిక వసతులు పై తదితర అంశాలపై గ్రామస్తులు తెలుసుకొని వెను వెంటనే పరిష్కరించేందుకు ఆయన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తన కుటుంబం నిత్యం ప్రజాసేవకే అంకితమై తన తండ్రి టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి నాగేశ్వర్రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్యులు ఎన్ వి ఎస్ గిరిజన కాలనీ గ్రామస్తులు పాల్గొన్నారు.

# భూమన కరుణాకర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ఆకేపాటి



రాజంపేట మేజర్‌న్యూస్: తిరుపతి, చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన భూమన కరుణాకర్ రెడ్డితో అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తిరుపతిలోని కరుణాకర్ రెడ్డి స్వగృహం నందు ఈ భేటీ జరిగింది. ఇటీవల పార్టీలో జరుగుతున్న పరిణామాల గురించి వారిరువురు చర్చించారు. పార్టీ ప్రతిష్టతకు తీసుకోవాల్సిన చర్యలు గురించి మాట్లాడామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణాలు భేష్

## పిఆర్‌డిఈ మునిరాజకుమార్



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగలో భాగంగా మంజూరైన సిసి రోడ్ల నిర్మాణాలు బాగున్నాయని పంచాయతీరాజ్ డిఈ మునిరాజ కుమార్ ప్రశంసించారు. సోమవారం ఆయన మండలంలోని రెడ్డి కోట, తంబళ్లపల్లె, సిద్ధారెడ్డిగారి పల్లె లలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాలను పరిశీలించి ఏఈ హరినాథ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు శేషాద్రి, అలేఖ్యల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పల్లెపండుగ లో మంజూరైన మిగతా సీసీ రోడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఎక్కడ నాణ్యత లోపం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులపై ఆయన అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఆయన వెంట టిడిపి తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు అధికారులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

సుండుపల్లి మేజర్ న్యూస్ రాయవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కడప సాయి నర్సింగ్ హెూమ్ నిర్వాహకులు తెలిపారు ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించి కంటి లోపాలు ఉన్న వారిని గుర్తించి ఉచితంగా మందులు పంపిణీ చేయ డంతో పాటు కంటి శుక్లాలు ఉన్న ఆపరేషన్లకు ఎంపికైన వారిని కడప ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్లు చేయిస్తారని కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఒరిజినల్ ఆధార్‌కార్డు తప్పక తీసుకు రావాలని వారు తెలియజేశారు ఈ మేరకు కరపత్రాలు మైకుద్వారా ప్రచారం నిర్వహించారు

# పచ్చదనంతోనే మానవాళికి మనుగడ

## డాక్టర్ రాజేంద్రప్రసాద్




కలికిరి మేజర్ న్యూస్ : పచ్చదనంతోనే మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని జేఎన్టీయూ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. సోమవారం వారి కుటుంబ సభ్యుల పుట్టినరోజులు వివాహ వార్షికోత్సవాల సందర్భంగా కలికిరిలోని సీఆ ర్పీఎఫ్ కేంద్రం లో 20 రకాల పండ్ల మొక్కలను 500 చెట్లను నాటారు. ఇలాంటి పండ్ల చెట్లను నాటడం ద్వారా పక్షులు మరియు జంతువులకు ఆహారాన్ని అందించడమే కాకుండా, వాటి ద్వారా ప్రకృతికి మేలు జరుగుతుండడంతో ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాలలు కాలేజీల్లో పెట్టే విపరీతమైన ఖర్చుతో కూడిన సాంప్రదాయ సమావేశాల బదులుగా, పండ్ల చెట్లను నాటడం ద్వారా వేడుకలను సార్థకం చేసుకోవచ్చునని తెలిపారు. వన్య ప్రాణులు అడవులు వదిలి ప్రజలు తిరుగు ప్రాంతాలకు వస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు మా ప్రయత్నం అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విద్యా ర్థుల తల్లిదండ్రులు, వారి పిల్లలు, సీఆర్పీఎఫ్ డిఐజి, కమాండోలు, డిప్యూటీ కమాండెంట్లు సీఆర్పీఎఫ్ సైనికులు పాల్గొన్నారు.

# హెూంమంత్రి అనితని సన్మానించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : చిత్తూరు జిల్లా పర్య టన ముగించుకుని మదనపల్లి మీదుగా అనంతపురానికి వెళుతున్న హెూంమంత్రి వంగల పూడి అనితను ఎమ్మెల్యే షాజ హాన్ బాషా బైపాస్ రోడ్డులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలు వాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, మదనపల్లి నియోజకవర్గంలో నేరాల నియంత్రణకు సహకారం అందిస్తామన్నారు. అసాంఘిక కార్యకలా పాలకు, భూకబ్జాలు, దాడులు, దౌర్జన్యాలకు పాల్పడే వారిని ఉపేక్షించవద్దని ఎమ్మెల్యేకి సూచించారు.

# నరసింహ ప్రసాద్ ఇంటికి....

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నప్పుడు నరసింహ ప్రసాద్ చేసిన కార్యక్రమాలు చూస్తే ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్త ఎంతో ఉత్తేజం పొందారని, తనకు టిడిపిలో ఉన్న అత్యంత ఆత్మీయులలో నరసింహ ప్రసాద్ ఒకరని, ఆయన కుటుంబంతో తనకు ఎంతో సఖ్యత ఉందని, నరసింహ ప్రసాద్‌తో పాటు ఆయన సతీమణి, పిల్లలను కలుసుకొని వారితో సమయాన్ని గడపడం చాలా ఆనందంగా ఉందని, సొంత కుటుంబంతో గడిపిన క్షణాలు ఎల్లప్పుడూ ప్రత్యేకతను చాటుకుంటాయని, అలాంటి ఆతిథ్యం ఇచ్చిన నరసింహ ప్రసాద్ లాంటి వ్యక్తితో టిడిపి పార్టీలో కలిసి పనిచేస్తుండడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, చంద్రబాబు నాయుడు సైనికులుగా తాము అందరం రాజకీయాలలో కొనసాగుతున్నామని, భవిష్యత్తులో మంచి చేయడానికి ఎప్పుడూ వెనకాడే ప్రసక్తే లేదని ఆమె తెలియజేశారు.

# పెద్దసారు అలా... ఇక్కడ ఇలా...

(మొదటి పేజీ తరువాయి)

తున్నారు. మరి ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి ట్రాక్టర్లో ఇసుక రవాణా డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకుంటే ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందని నలుగురు తెలియజేస్తున్నారు. మరి అధికారుల్లారా ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రైవేటు వ్యక్తులకు కాకుండా సామాన్య ప్రజలకు ఇసుక అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం పై సమీక్ష సమావేశం



బద్వేల్, మేజర్‌న్యూస్:బద్వేల్ వ్యవసాయ డివిజనల్ కార్యలయం లో బద్వేల్ మండలమునకు సంబంధించిన రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు నాగరాజు తోసోమవారం సమీక్ష మరియు శిక్షణ కార్క్రయమము నిర్వ హించడం జరిగింది. పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రతి మంగళ,బుధవారంలోప్రయోజనకరరీతిలోనిర్వహించాలని ఆదేశించారు.చీడ పీడలు ఉధృతిని ఆప్ ద్వార ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయలనిసిఎం ఆప్ ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ ధరలను అప్లోడ్ చేయాలి.పంట కొ త ప్రయోగాలను శాస్త్రీయంగాసకాలంలోరైతులభాగస్వామ్యం తో నిర్వహిం చాలి. రైతు సేవా కేంద్రంలో అన్ని రకాల ఎరువులు అవసరమైన మేరకు అందుబాటులో ఉండాలి..డ్రిప్ ఇరిగేషన్ కొరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను కొనసాగించాలి..రైతుల విజయగాథలను ఫోటోలతో సహా డాక్యుమెంట్ చేసి రైతు సేవా కేంద్రం లో ప్రదర్శించాలి.వినూత్న వ్యవసాయ పద్ధతుల ను, ప్రకృతి వ్యవసాయ విధానాలను రైతులు ఆచరించేలా చూడాలి.వీలైనంత వరకు బీడు భూముల లేకుండా ఏదో వొక పంట సాగు అయ్యేలా రైతులకు అవగాహన కల్పించటం మన బాధ్యత అని తెలిపారు..రైతులు కోని వినియోగి%శీ%చేవిత్తనాలు,ఎరువులునమూనాలు సేకరించి నాణ్యత పరీక్ష నిమిత్తం బద్వేల్ మార్కెట్ యార్డు లోని నాణ్యత పరీక్ష కేంద్రం కు పంపి ఫలితాలను ఉచితంగా రైతులకు అందించాలి.రిజిస్టరు ల నిర్వహణపై పలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కేచంద్ర మోహన్ రెడ్డి, రైతు సేవా కేంద్రంవ్యవసాయసహాయకులు, కార్యాలయ సిబ్బంది గైబు వలి, చంద్రకళ పాల్గొన్నారు.

# ముద్దనూరు మండలంలో బెల్ట్ షాపులపై దాడులు

### నలుగురు అరెస్ట్ - 40 లిక్కర్ బాటిల్ స్వాధీనం

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు మండలంలోని మంగ పట్నం, ముద్దనూరు,నల్లబల్లె, సోంపల్లి గ్రామాలలో బెల్ట్ షాపులపై దాడులు చేసినట్లు ముద్దనూరు సిఐ దస్తగిరి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో దాడులు చేసి మొత్తం నలుగురు వ్యక్తులను, అరెస్ట్ చేసి నట్టు తెలిపారు వీరి వద్ద నుంచి 40 లిక్కర్ బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ దస్తగిరి తెలిపారు.

# మా గ్రామాల్లో కంప చెట్లను తొలగించండి మహా ప్రభో



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్ర హ్మంగారి మఠం మండల కేంద్రమైన జింకల నగర్,రవీంద్ర నగర్ గ్రామాల్లో రోజు రోజుకు పెరిగిపోతున్న కంప చెట్లను తొల గించి మా గ్రామాలకు దారి చూపించాలని ఆ గ్రామ ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.నిత్యం కూడా ఈ రోడ్ల మార్గాన అనేకమంది బాట సారులు,విద్యార్థులు,వృద్దులు నడుస్తుంటారని కంపచెట్లు అధికంగా పెరిగిపోవడం వలన దారి కూడా కనిపించకుండా పూర్తిగా కంపచెట్లతో మూసుకు పోయిందని నడవటానికి కూడా దారి లేకుండా పోయిందని కంప చెట్లు అధికం కావడంతో విష పూరితమైన పాములు,విషపురులుగు చేరుతున్నాయి అని చిన్న పిల్లలు ఉండటంతో ఎప్పుడు ఈ చెడు జరుగుతుందో అని వారు ఆవేదన వ్యక్తం చేశారు,కంప చెట్లతోపాటి డ్రెయినేజీ కూడా రోడ్ పైన ప్రవహిస్తుందని దాని వలన విష జ్వరాలు సంభవిస్తాయని వాటిని శుభ్రపరచాలి వారు అధికారులను వేడు కుంటున్నారు.ఎప్పటికైనా అధికారులు గుర్తించి గ్రామంలో ఉన్న కంప చెట్లను, వ్యర్థాను తెలగించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# కందుల శివానందరెడ్డి చిరస్మరణీయుడు



వేంపల్లె, మేజర్‌న్యూస్: నిరాడంబర, నిస్వార్థతకు, విద్యాదాతకు మారుపేరుగా నిలిచిన కందుల శివానందరెడ్డి చిరస్మరణీయుడని మాజీ రాజ్య సభ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. సోమవారం ఆయన నాలుగో వర్ధంతి వేడుకలను స్థానిక కందుల ఓబుల్ రెడ్డి చారిటీస్ ఐటిఐలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మనిషి జీవి తంలో ఆచరించాల్సిన అంశాలను శివానందరెడ్డి ఆచరించి, పరిపూర్ణ మనిషిగా నిలిచారన్నారు. జిల్లాలో విద్యా సంస్థల ఏర్పాటు చేసి ఎంతోమందికి స్ఫూర్తిదా యకంగా నిలిచారన్నారు. అలాగే ఐటీఐ ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో అనాధవృధ్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథిరెడ్డి, మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, డాక్టర్ సుబ్బారెడ్డి, అమర్నాథరెడ్డి, ప్రభాకర్ నాయుడు, నాగభూషణం, ఉత్తమారెడ్డి, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందికి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని సోమవారం లింగాల మండల ప్రజా పరిషత్ సభా భవనంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రామచంద్రారెడ్డి, సమక్షంలో డిజిటల్ అసిస్టెంట్ పృధ్వి ద్వారా సచివాలయ సిబ్బందికి యాప్ ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. స్కిల్ సెంసుస్ అనగా నైపుణ్య గణన సంబంధించి 15 నుండి 59 వయసు ఉన్న వాళ్లందరికీ వారి వారి నైపుణ్య గణన గురించి వారు చదువుకున్నవారా ఉద్యోగం చేసేవారా బిజినెస్ చేసేవారా ఏ ఎటువంటి ఉద్యోగం లేనివారా ఇలాంటి వారికి ఏమైనా చదువుకొని ఉన్నవారికి మెకానిక్ అయిన ఎలక్ట్రానిక్ అయినా టైలరింగ్ అయినా వారు ఎవరైనా నేర్చుకుంటాం అంటే దాని గురించి డేటా చేకూర్చేయాల సచివాలయ సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల అన్ని సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయం

### మండల ఉపాధ్యక్షులు సీఎం భాష



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలంలోని దుమ్మనపల్లి ఎస్సీ కాలనీ నీటి సమస్య రావడంతో కాలనీవాసులు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన మండల నిధుల ద్వారా నీటి సమస్యను పరిష్కరించాలని మండల ఉపాధ్యక్షులు సీఎం భాషను ఆదేశించడం జరిగింది. ఆయన దగ్గరుండి ప్రతి ఇంటికి నీటి సరఫరా అందేలా మరమ్మతులు చేపట్ట డంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం భాష మాట్లాడుతూ ప్రభుత్వం అధికారం ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యం అన్నారు.. పేద బడుగు బలహీన వర్గాల సమస్యలను జగనన్న ప్రభుత్వ హయాంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు.

# అమరవీరులను త్యాగాలను మరవరాదు జమ్మలమడుగు రూరల్ సీఐ

జమ్మలమడుగు రూరల్ మెజర్‌న్యూస్ : మైలవరం మండలంలోని మైలవరం జడ్పీ హైస్కూల్, గురుకుల పాఠశాలలో ఈరోజు జమ్మలమడుగు రూరల్ సీఐ మరియు మైలవరం ఎస్ఐ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా జరిగిన ఎస్సే రైటింగ్ సైబర్ నేరాల అదుపులో యువత పాత్ర గురించి ఎస్సే రైటింగ్ రాసిన వారిలో గెలుపొందిన వారికి బహుమతు లను ప్రధానం చేశారు.

# అక్రమ మద్యం విక్రయిస్తే చర్యలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: అక్రమ మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్సై రంగరావు హెచ్చ రించారు. సోమవారం రాబడిన సమాచారం మేరకు తాళ్లపల్లి గ్రా మంలో పగిడిపల్లి బాబా తన చికెన్ షాప్ ముందు ఎలాంటి అనుమ తులు లేకుండా మద్యం విక్రయిస్తున్నాడు, దీంతో అతన్ని అరెస్టు చేసి, 9 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రంగరావు వెల్లడించారు.

# తుప్పు పట్టి కూలెందుకు సిద్దంగా ఉన్న ఇనుప విద్యుత్ స్థంబాన్ని మార్చాలని ఏడిఈకి వినతి



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్ట ణంలోని నాగలకట్ట వీధిలో తుప్పు పట్టి కూలెందుకు సిద్దంగా ఉన్న ఇనుప విద్యుత్ స్థంబాన్ని మా ర్చాలని బిజెపి మహిళా నాయ కురాలు మెరుగు అరుణ కుమారి ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఏడి ఈ రాజగోపాల్‌కి వినతిపత్రం అం దచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం కొన్ని వందల మంది విద్యార్థులు, గృహిణులు సామాన్య జనం తిరుగుతుంటారు ఏదైనా అను కోని ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని ఏ డి ఈ గారికి తెలుపగ స్పందించిన ఏడిఈ తక్షణమే నూతన విద్యుత్ స్థంబాన్ని మారుస్తానాని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.


# అవినీతిని నిర్మూలిద్దాం - సమాజాన్ని మారుద్దాం

### నాబార్డ్ ఏజీఎం బి. విజయ విహారి




కమలాపురం, మేజర్‌న్యూస్ అందరం అవినీతి నిర్మూలిద్దాం సమా జానికి మారుద్దాం అంటూ నాబార్డ్ ఏజీఎం బి విజయ విహారి తెలిపారు సోమవారం భారత ప్రభుత్వము క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రు యువ కేంద్ర కడ ప శాఖ ఆదేశాల మేరకు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో అవినీతి నిర్మూలన వారోత్సవాలలో భాగంగా కమలాపురం ప్రగతి జూనియర్ కాలేజ్ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత సమాజస్థాపనకు విద్యార్థులు నడుం బిగిం చాలన్నారు.సమాజంలో అవినీతి నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలోయువతలో జాగ్రత్తగా, చైతన్యంతో ముందుకు సాగాలన్నారు. అవినీతి ఉన్నచోట ప్రశ్నించే ధైర్యం కలిగి ఉండాలని, తప్పు జరుగుతుందన్నపుడు వెనకాడకుండా ప్రశ్నించడమే నిజమైన ధైర్యమని గుర్తుచేశారు. దేశంలో అవినీతి వటావృక్షంగా పెరుగుతున్నదని, డబ్బులు ఇవ్వడమనేది హక్కుగా భావించడం ఆఫీసులు, అధి కార యంత్రాంగంలో కనిపిస్తున్నదన్నారు. దానిని ఎదుర్కొని నిలదీయాలన్నారు. కేవలం ఒక అవగాహన పెడితే సమస్య పరిష్కారం కాదని, పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా ర్యాలీల ద్వారా , ప్రచారం చెయ్యలన్నారు. ఆ ఆదికారైయినా లంచం అడిగినట్లు అయితే ధైర్యంగా అవి నీతి నిర్మూలన ఆఫీసు 14400కి కాల్ చేసి నీ సమస్యలు చెప్పవచ్చు అన్నారు..అలాగే విద్యార్థులతో ప్రతిజ్ఞ చెయ్యించారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమార్ కరస్పాండెంట్ రాఘవరెడ్డి లెక్చరర్ లు నాగసుబ్బరాయుడు, సుబ్బన్న, మురళి ,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పెట్టుబడి సాయం తక్షణం



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో నగర పంచాయతీలోని మూడు, నాలుగు, ఐదు ,ఆరు. సచివాల యాల యందు సచివాలయ సెక్రెటరీలకు సోమవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఇల్లూరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం 20 వేల రూపాయలు తక్షణం రైతు ఖాతాలో జమ చేయాలని ఎందుకంటే ఖరీఫ్ లో అరా కొరవర్షాలకు పంటలు ఎండపోయి దున్ని వేయడం జరిగింది . రబీలోనైనా పైరు పెట్టుకునేందుకు అవసరమైన పెట్టుబడి రైతాంగానికి అందించడం ద్వారా వారు పైరు సాగు చేసుకునుటకు అవకాశం ఉంటుందన్నారు అలాగే రైతాంగానికి పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పండిన పంటలు ఉద్యానవన పంటలు ధర వచ్చేంతవరకు నిలువ ఉంచుకునేందుకు అవసరమైన శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయడం ద్వారా ధరలు హెచ్చు తగ్గులకు లోనైనప్పుడు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు నిల్వవించుకునేందుకు రైతులకు అవకాశం ఉంటుందని ఆ దిశగా శీతల గిడ్డంగులను ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వివన్ పల్లి, ఎర్రగుంట్ల, వల్లూరు, కమలాపురం తదితర మండలాల్లో వేసిన మినుము పంటను వర్షాభావములో దున్నివేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కరువు మ్యానువల్ ఆధారం చేసుకుని కరువు మండలాలుగా ప్రకటించపోవడాన్ని తప్పు పట్టారు, పైరు మొత్తానికి దున్నివేస్తే ఆ రైతుకు నష్టపరిహారం చెల్లించడం ప్రభుత్వ బాధ్యత అని ఆ దిశగా కరువు మ్యానువలను పక్కనపెట్టి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని రైతులకు వర్షాభావం మరియు అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంగా సురేష్ చిన్నపరెడ్డి చంద్రారెడ్డి వెంకట్ రాముడు ఎస్.మస్తాన్, రాఘవ, శ్రీనివాసులు, చిన్న బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్:కడప కమిషనర్ మనోజ్‌రెడ్డి ఆధ్వర్యంలో కడప నగర పాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖాధిపతులు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో కమిషనర్ 8 నుండి 16వ తేదీ వరకు జరుగనున్న అగ్నిపథ్ ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ఏర్పాట్లపై చర్చించారు. ర్యాలీ కోసం ఇంజినీరింగ్ విభాగం వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేసి, రన్నింగ్ ట్రాక్ పై ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ర్యాలీ ప్రాంతంలో మొబైల్ టాయిలెట్లు అందుబాటులో ఉంచేలా చూడాలని, తాగునీటి సరఫరా సవ్యంగా ఉండేలా చూడాలని కూడా సూచించారు. అలాగే, ఇండోర్ స్టేడియంలో సిబ్బందితో సహకరించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. డీ.టీ.సీ. ప్రాంతంలో నీటి సరఫరా మరియు మరుగుదొడ్ల శుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంజినీరింగ్, సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ర్యాలీ సమయంలో స్టేడియంలో వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చూడాలని, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ర్యాలీ జరిగే ప్రాంతం మొత్తం శుభ్రంగా ఉండేందుకు ప్రత్యేక కృషి చేయాలని హెల్త్ ఆఫీసర్‌కు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ అర్జీలను స్వీకరించి, ప్రతి అర్జీపై సంబంధిత శాఖాధిపతులతో చర్చించి సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం. మనోజ్ రెడ్డి, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం, డిప్యూటీ కమిషనర్ రాంబాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మునిరత్నం, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, రెవెన్యూ ఆఫీసర్ కన్నయ్య, విజయ భాస్కర్ గౌడ్ ఇతర నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# యువతా... ఓ శక్తిగా మారాలి

"లా" చదివి ఊరికి రక్షణగా నిలవాలి



పోరుమామిళ్ల రూరల్, మేజర్‌న్యూస్: దళిత జాతిలో పుట్టిన యువతా అన్యాయాన్ని ఎదిరించి నీకు, నీకుటుంబానికి, పుట్టిన ఊరికి ఒక శక్తి వంతమైన రక్షణ కవచంలా నిలవాలని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సమితి వ్యవస్థాపకుడు సగిలిజాకోబ్, ప్రముఖ న్యాయవాది జాలా ప్రభాకర్, లెక్షరర్ నరసింహులు పేర్కొన్నారు. పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ భవనంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మాదిగ యువత చైతన్య సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత అన్నింటినీవదిలి సెల్‌కు కనెక్ట్ అయ్యి చేయాల్సిన కర్తవ్యాన్ని మరచిపోతున్నారన్నారు. కాలాన్ని దుర్వినియోగంచేసుకుంటున్నారన్నారు. నిర్మాణాత్మకమైన ఆలోచనలు, ప్రణాళికను, కుటుంబ అభివృద్ధికి ఆలోచనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమాజానికి సేవ చేయాలి అందరిని ప్రేరేపించేలా,ఉద్ధరించేలా ఊరిలో ఒకరినైన "లా" చదివించాలన్నారు". లా కున్న శక్తి, రక్షణ, బలం దేనికి లేదన్నారు. గ్రామంలో ఏవైనా సంఘటనలు జరిగితే క్లుప్తంగా పిర్యాదు ఉండాలన్నారు. మాదిగ జాతిలో ఇంతవరకు ఐఎఎస్‌లు, ఐపీఎస్‌లు లేకపోవడం దౌర్భాగ్యమన్నారు.ఏదైనా కేసు పెట్టేముందు ఆలోచించాలి కేసులు పెట్టాక రాజీ కావద్దన్నారు.రాజీ పడి అభాసుపాలుకావొద్దన్నారు. ఎస్సి, ఎస్టీ, అట్రాసిటీ కేసుల్లో ఉన్నది ఉన్నట్లు రాయాలన్నారు."లా"చదువుతామంటే మేము సహాయం అందిస్తామన్నారు.నీ జాతికి అన్యాయం జరిగితే పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.చనిపోయేది ఒకసారి మాత్రమే అది సమాజం కోసం చనిపోదామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పిచ్చయ్య, రాజు, ఏసురత్నం, విజయకుమార్, ఆర్.ప్రసాద్ యువకులు హాజరయ్యారు.

# టెట్‌లో పోరుమామిళ్లకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు



పోరుమామిళ్ల రూరల్, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలో సుదీర్ఘ కాలంగా వర్షాకోచింగ్ సెంటర్, నందు శిక్షణ పొంది నేడు విడుదల చేసిన టెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి అందరిచేత ప్రశంసలు పొందుతున్నారు. పోరుమామిళ్ల పట్టణంలో ఎంతో కాలం నుంచి వర్ష కోచింగ్ సెంటర్ (గ్రూప్స్, డిఎస్సి, ఇతర ఉద్యోగాలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ మంచి నైపుణ్యం కలిగిన ప్యాకల్తీ లచే వందల మంది విద్యార్థులకు టెట్, డీఎస్సీ పోటీ పరీక్షలకు మరియు ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తున్నారు.ఈసంవత్సరం జూలైలో జరిగిన టెట్ పరీక్షల్లో వర్ష కోచింగ్ సెంటర్ విద్యార్థులు వరుసగా 3 వ సారి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించివిజయకేతనంఎగురవేశారు.నెల్లూరు జిల్లా సీతారాంపురం గ్రామానికి చెందిన షేక్ నాయబ్ రసూల్, పోరుమామిళ్లలోని వర్ష కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకుని టెట్ పరీక్ష రాయడంతో రాష్ట్రస్థాయిలో 148.39/150 ర్యాంకు సాధించారు అలాగే కడప పట్టణానికి చెందిన విజయలక్ష్మి వర్ష కోచింగ్ సెంటర్ లోనే కోచింగ్ తీసుకునీ టెట్ పరీక్షలో142.38/150 ,అలాగే శారద 141.48 మార్కులు సాధించారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి న షేక్ నాయబ్ రసూల్ ను వర్ష కోచింగ్ సెంటర్ డైరెక్టర్ రమేష్ మరియు జిపి కులయప్ప శాలువా మరియు పూలదండలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలోతమ కోచింగ్ సెంటర్ కు ర్యాంకులు రావడం మనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు తమ కోచింగ్ సెంటర్ లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో కోచింగ్ ఇస్తున్నామన్నారు గతంలో కూడా రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించమన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రమేష్ తో పాటు జిపి కులయప్ప అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




# నైపుణ్య గణన - 2024 మండల స్థాయి శిక్షణ కార్యక్రమము

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ సభా భవనంలో, సోమవారం నైపుణ్య గణన 2024 శిక్షణా కార్యక్రమం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుళాయి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా నైపుణ్య గణన సర్వే నందు 15 నుండి 59 సంవత్సరాలు వయ సు గల వారి నుండి సమగ్ర డేటా ను తీసుకోవడం జరుగుతుంది అన్నారు. దీని ద్వారా ప్రాంతీయ ఇండస్ట్రీకి అనుగుణంగా మరియు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ఉపయోగ పడుతుందని తెలియజేశారు. గ్రామ సచి వాలయాలు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్. ఇతర శాఖల సిబ్బంది. స్కిల్ సెన్సస్ సెర్వే లో పాల్గొంటారు. ఈ సందర్భంగా నైపుణ్య గణన ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచటానికి వీలవుతుందన్నారు.ఆధార్ ఆధారిత ఓటిపి మరియు బయోమెట్రిక్ ద్వారా యానిమరేటర్లు వివరాలను సేకరిస్తారని, ఓటీపీని బహిర్గతం చేసే విషయంలో ప్రజలు ఎలాంటి అపోహల గురి కావద్దని సూచించారు.స్కిల్ సెన్సెస్ కోసం ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన నైపుణ్యం యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఒక్కో అభ్యర్థికి 10 నుంచి 25 ప్రశ్నలు నమోదు చేయాల్సి రావటంతో పది నిమిషాల వరకు సమయం పడుతుందని, ప్రజలు విద్యార్హత సర్టిఫికెట్లు ఇతర అవసరమైన సమాచారాన్ని ముందుగా సిద్ధం చేసుకుని ఉంటే సర్వే త్వరగా పూర్తిచేస్తే వీలు కలుగుతుందని తెలియ జేశారు.మండలంలోని ప్రజలు,ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ సచివాలయ సిబ్బందికి సహకరించాలని కోరారు. మండలం అభివద్ధిలో నైపుణ్య గణన గణాంకాలు ప్రముఖ పాత్ర పోషిస్తుందని ఈ కార్యక్రమాన్ని అత్యంత పారద ర్శకంగా నిర్వహించాలని సూచించారు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు గణ నీయంగా పరివర్తన చెందుతాయాన్నారు. భవిష్యత్తులో వచ్చే మార్పులకు అను గుణంగా యువత వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని ఉద్యోగాలు పొందడా నికి సిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న నైపుణ్య గణనను (స్కిల్ సెన్సస్)ను సచివాలయ సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్య క్రమంలో పంచాయతి సెక్రటరీలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్లు సిబ్బంది ముళ్ళపొదలను తొలగించడం హర్షనీయం..!



బద్వేలు, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని తెలుగుగంగ కాలనీలో భవనాలు పూర్తిగా శిథిలా వ్యవస్థకు చేరుకోవడంలో దానికి సమీపంలో ఉన్న ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహం ప్రాంగణంలో పెరిగిన ముళ్ళ పొదల వల్ల రాత్రి వేళలో ఆనంద వృద్ధ ఆశ్రమంలోకి విష పురుగులు ఎక్కువగా వస్తున్నాయని తెలుసుకున్న బద్వేల్ సీఐ రాజగోపాల్ అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆశ్రమం ఆశ్రమం చుట్టూ ఉన్న ముళ్లపదలను జెసిపి వాహనంతో సోమవారం బద్వేల్ సీఐ రాజగోపాల్, ఆధ్వర్యంలో ఎస్సై సత్యనారాయణ పోలీస్ సిబ్బంది దగ్గరుండి ముళ్లపదలను తొలగించారు. పరిసర ప్రాంతం చుట్టూఎక్కువగాకంపచెట్లు పెరగడంతో శిథిలవ్యవస్థ చేరుకున్న భవనాలలో రాత్రి వేళలో ఎక్కువగా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని స్థానిక ప్రజలు పోలీసులకు తెలపడంతో వారి విన్నపం మేర సత్వరమే పోలీస్‌అధికారులు వారి సొంత నిధులు వేచించిఆశ్రమంచుట్టూ ఉన్నముళ్లపదలను కాకుండా శిథిలావ్యవస్థలో ఉన్న భవనాల చుట్టూఉన్నముళ్లపదలను తొలగించారు. ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తెలుగు గంగ కాలనీలో ఎక్కువ భాగం భవనాలన్నీ శిథిలా వ్యవస్థకు చేరుకున్నాయని. ఆ భవనాలే సాంఘిక కార్యక్రమాలలు అడ్డాగా మారాయని రాత్రి వేళలో అటువైపు వెళ్లాలంటే స్థానికులు మహిళలు భయాందోళన గురవుతున్నారని విషయం తెలుసుకున్న మా సిబ్బంది ఉన్నత అధికారులకు తెలియజేయడంతో అధికారి ఆదేశాల మేరకుఅనేక సంవత్సరాలుగా తెలుగు గంగ కాలనీలో మద్యం బాబులు మందు సేవించి ముళ్లపొదల్లో ఎక్కడబడిత్తే అక్కడడమద్యం బాటలను వేస్తూ అక్కడి పరిసరాల ప్రాంతాలు అపరిశుభ్రం చేస్తున్నారని తెలపడంతో ఆ ప్రాంతాన్నితమ సిబ్బంది జెసిపి వాహనం ద్వారా పరిశుభ్రం చేయించారు . ఈ దినము నుండి ఈ పరిసర ప్రాం తాలలో అసాంఘిక కార్యక్రమాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారి హెచ్చరించారు. అలాంటి సంఘటనలు ఈ ప్రాంతంలో ఏవైనా జరుగుతున్నాయని తమ దృష్టికి తేవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు పోలీసు వారు ఈ ప్రాంతాన్ని శుభ్రపరచడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పంట నష్టపరిహారం అందించాలపి సిపిఐ నాయకులు ధర్నా




ములకలచెరువు మేజర్ న్యూస్ : సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో మండలంలో రైతులకి పంట నష్టపరిహారం 20వేలు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ కోటను ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం చేసినట్టుగా పరిపాలనలో ముందు భాగాన రైతులకు వెంటనే 20వేలు సహాయం అందించాలన్నారు. ములకల చెరువు మండలంలోని గూడుపల్లి పంచాయతీలోని సోత్రియం భూములు 200 ఎకరాలు ఉందని, భూమిలేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ భూములను కొందరు భూస్వాములు అక్రమంగా సాగు చేసుకుంటున్నారని, వెంటనే రెవిన్యూ అధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ ములకలచెరువు పార్టీ మండల కార్యదర్శి ఆంజనప్ప మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ భూ సమస్య పైన సిపిఐ పోరాటం చేస్తోందన్నారు. కానీ ప్రభుత్వాలు మారు తున్న ఇంతవరకు న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని భూములను పేదలకు ఈ భూములను పంచాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ కార్యా లయం అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలుపుదాం : ఎమ్మెల్యే

మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీలో నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తిచేద్దామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బెంగుళూరు రోడ్డు కుమారపురం వద్ద రైస్ మిల్ శశి, మాజీ కౌన్సిలర్ రాధమ్మ,ఎమ్మార్పీఎస్ నాయకులు వాసు, రవీంద్ర సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగు దేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లె పట్టణంతోపాటు నియోజకవర్గం లోనూ పార్టీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేస్తామన్నారు. ఇందులో కార్యకర్తలు, నాయకులు పరస్పరం సహకారంతో లక్ష్యాన్ని అదిగమించి మదనపల్లి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. పార్టీ సభ్యత్వం తీసుకొన్న వారికీ ఐదులక్షల బీమా తెలుగుదేశం పార్టీ కల్పిస్తుందన్నారు. గతంలో సభ్యత్వం తీసుకున్న వారు తిరిగి దాన్ని పునరుద్ధరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి పేద బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నైపుణ్య గణన - 2024 మండల స్థాయి శిక్షణ

చిన్నమండెం మేజర్ న్యూస్ రాష్ట్ర నైపున్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని సచివాలయ సిబ్బందికి, నైపున్యభివృద్ధి సంస్థ సిబ్బందికి మరియు ఉపాది కార్యాలయం సిబ్బందికి నైపుణ్య గణన - 2024 శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ సర్వే నందు 15 నుండి 59 సంవత్సరాలు వయసు గల వారి నుండి సమగ్ర డేటాను తీసుకోవడం జరుగుతుంది, దీని ద్వారా ప్రాంతీయ ఇండస్ట్రీకి అనుగుణంగా, ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి ఉపయోగ పడుతుందని తెలియజేశారు. గ్రామ సచివాలయాలు స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇతర శాఖల సిబ్బంది స్కిల్ సెన్సస్ సెర్వే లో పాల్గొంటారు. ఈ సందర్భంగా నైపుణ్య గణన ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచటానికి వీలవుతుందన్నారు. ఆధార్ ఆధారిత ఓటిపి బయోమెట్రిక్ ద్వారా యానిమరేటర్లు వివరాలను సేకరిస్తా రని, ఓటీపీని బహిర్గతం చేసే విషయంలో ప్రజలు ఎలాంటి అపోహల గురి కావద్దని సూచించారు. స్కిల్ సెన్సెస్ కోసం ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రత్యే కంగా రూపొందించిన నైపుణ్యం యాప్ ద్వారా అభ్యర్థుల వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని అత్యంత పార దర్శకంగా నిర్వ హించాలని సూచించారు. కార్యక్రమంలో బిఎంపీడీవో దివ్య ఈవో పీఆర్డీ శేఖర్ నాయక్ పిఓటిఎస్ రేఖ సచివాలయసిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు దుప్పట్లు వితరణ, అన్నప్రసాదం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : రాయలసీమ బలిజ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం దుప్పట్లు వితరణ చేశారు.స్థానిక నిమ్మనపల్లి రోడ్డు బసినికొండ వద్ద రాయలసీమ బలిజ సేవా సమితి అధ్యక్షులు వైశ్యా బ్యాంకు రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా, రాయలసీమ బలిజ సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఎన్.మునిగోపాల కృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా అయ్యప్ప స్వాములకు రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్రాంత వైశ్య బ్యాంక్ ఉద్యోగిగా మరియు రాయలసీమ బలిజ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులుగా బ్యాంక్ రమణ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.అనంతరం బ్యాంకు రమణ మాట్లాడుతూ తాను ప్రతి ఏటా ఆనవాయితీగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగా చలికాలంలో రగ్గుల పంపిణి చేయడం, విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ, అన్నదాన కార్య క్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మునిగోపాలకృష్ణ మాట్లాడుతూ రాయలసీమ సేవా సమితి సేవా కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులోను కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో సందీప్, కిరణ్, ఏపియం మురళి కృష్ణ, షంషీర్, శివ, స్థానిక పార్టీ నాయకులు, పంచాయతీ కార్యదర్శి మురళి పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అసభ్యకర పోస్టులు పెడితే చర్యలు తప్పవు : సీఐ



రాజంపేట మేజర్‌న్యూస్: సామాజిక మధ్యమాల్లో అసభ్యకర మైన పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామని రాజంపేట పట్టణ సీఐ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, వారి కుటుంబ సభ్యులను విమ ర్శిస్తూ.. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టడంపై జనసేన నాయ కులు సోమవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దోషులను పట్టు కుంటామని, ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

# చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి




నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : చేపలవేటకు వెళ్లిన భవన కార్మికుడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. ఈ సంఘటన సోమవారం నిమ్మనపల్లి మండలంలో వెలుగు చూసింది.మండలంలోని రాచవేటివారి పల్లి గ్రామం,ఎగువ మాచిరెడ్డిగారి పల్లెకు చెందిన తుపాకుల బోయకొండప్ప కుమారుడు టీ.చిన్న రాముడు (45), ఆదివారం ఊరికి సమీపంలోని పెద్ద చెరువుకు చేపల వేటకు వెళ్లాడు. చెరువులో చేపలు పడుతుండగా పొరపాటున అతని కాళ్లు వలకు చిక్కుకొని నీటిలో మునిగిపోయాడు.గ్రామస్తులు గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు. చీకటి పడిపోవడంతో మృత దేహాన్ని వెలికి తీయలేకపోయారు. సోమవారం స్థానికుల సహకారంతో పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వా సుపత్రికి తరలించారు.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. తిప్పేస్వామి తెలిపారు. మృతుడికి భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు చేయాలి : సిపిఐ




బి.కొత్తకోట, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు పూర్తి కావస్తున్నప్పటికీ సూపర్ సిక్స్ హామీ లను అమలు చేయకుండా దాటవేస్తున్నందుకు నిరసనగా, సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.మనోహర్ రెడ్డి, ఏఐటియుసి మండల కార్యదర్శి జి.రఘునాథ్ మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలు సానుకూలమైన ప్పటికీ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని, తల్లికి వందనం హామీ అమలు చేయకపోవడం వల్ల పిల్లల ఫీజులు తల్లిదండ్రులకు భారమై చదువులకు దూరమయ్యే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల మేత కోసం బంజర భూముల కేటాయింపు, వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాయితీలు కల్పించడం హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల తహసీల్దార్ ద్వారా కలెక్టరుకి సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు యం.అష్రఫ్‌అల్లి, ఎస్.తం బయ్యశెట్టి, పి.నారాయణస్వామి, రామచంద్ర, జి.నారాయణస్వామి, హబీబ్, శ్రీనివాసులు, షఫీ, రియాజ్, కాశీం, రమేష్, ఉత్తన్న, గంగన్న, శంకర పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యపై అప్రమత్తమైన సిబ్బంది



తంబళ్లపల్లి, మేజర్‌న్యూస్ తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో 11 కెవి విద్యుత్ సమస్యలపై స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది సకాలంలో స్పందించారు. సోమవారం తంబళ్లపల్లె మండల కేంద్రంలోని సిద్ధారెడ్డి గారి పల్లి, మదనపల్లి రహదారి, ములకల చెరువు రహదారి, పెద్దమండెం రహదారి, తంబళ్లపల్లె టౌన్‌లో లెవెన్ కె.వి విద్యుత్ వైర్లకు చెట్ల కొమ్మలు అడ్డు తగలడంతో విద్యుత్ సమస్య ఏర్పడింది. స్థానిక ఎఈ శేషు కుమార్ వెంటనే స్పందించి విద్యుత్ లెవెన్ కె.విద్యుత్‌వైర్లకు అడ్డు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించాలని లైన్మెన్లు శంకర, అప్పిరెడ్డిలను ఆదేశించారు. హుటాహుటిన విద్యుత్ సిబ్బంది చెట్ల కొమ్మలు తొలగించి సమస్య పరిష్కరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పారదర్శకంగా నైపుణ్య గణన : ఎంపీడీవో



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్య గణన సర్వే అధికార యంత్రాంగం పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాల యంలో నైపుణ్య గణన సర్వేపై అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేలో 15 నుండి 59 సంవత్సరాల వయస్సు గల వారి నుండి సమగ్ర డేటాను తీసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇతర శాఖల సిబ్బంది చేపట్టే నైపుణ్య గణన సర్వేలో ఆధార్ ఆధారిత ఓటిపి బయోమెట్రిక్ ద్వారా యానిమరేటర్లు వివరాలు సేకరించాలన్నారు. నైపుణ్య గణన గణాంకాలు కీలక పాత్ర పోషిస్తుందని భవిష్యత్తులో వచ్చే మార్పులకు అనుగుణంగా యువత వారి నైపుణ్యం అభివృద్ధి చేసుకొని ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉందన్నారు. శిక్షణా కార్య క్రమంలో ఈఓఆర్డి దిలీప్ కుమార్ నాయక్, మండల కోఆర్డినేటర్ చౌడయ్య, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, ట్రైనర్లు మల్లికార్జున, కిషోర్ అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఐదుగురు అరెస్టు



### 5.7 కేజిల గంజాయి స్వాధీనం
### వీటి విలువ సుమారు లక్ష రూపాయలు
### మీడియా సమావేశంలో డి ఎస్పీ కృష్ణమోహన్

రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు ఆదేశాల మేరకు రాయచోటి అర్బన్ సి ఐ చంద్ర శేఖర్, ఎస్ఐలు నరసింహా రెడ్డి, అబ్దుల్ జహీర్లు సోమవారం బండ ్లపెంటలోని దివాన్ సాబ్దర్గా సమీపంలో ఐదుగురు మహిళలను అరెస్టు చేసినట్లు డిఎస్పీ కృష్ణమోహన్ తెలిపారు. సోమవారం అర్బన్ పోలీసు స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబర్లో నాయబ్ సాబ్ వీధికి చెందిన జమాల్ బాష అనే వ్యక్తి గంజాయిని విక్రయించడంతో అతన్ని అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. ఆ కేసులో పరారిలో ఉన్న ముద్దాయిల సమాచారం మేరకు సోమవారం ఐదుగురు మహిళలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరి వద్ద నుంచి 5.7 కేజిల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ గంజాయి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. అదే విధంగా వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అరెస్టు అయిన వారిలో రాయచోటి పట్టణం నాయబ్ సాబ్ వీధికి చెందిన మహబూబ్జాన్, అమ్మాజి, ఫక్రున్నీసా, అనంతపురం జిల్లా ఇందిరానగర్కు చెందిన సోను, రహమత్ జాన్లు ఉన్నారన్నారు. గతంలో అనంతపురం జిల్లాకు చెందిన సోను, రహమత్లపై పలు కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ గంజాయిని కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన వ్యక్తుల నుంచి రహమత్ జాన్ ఆమె కుమార్తె సోనులు గంజాయిని కేజి రూ.130 0 డబ్బులు చెల్లించి రాయచోటికి తెచ్చి విక్రయించే వారని తెలిపారు. ముద్దాయిలను చాకచక్యంగా అదుపులో కి తీసుకుని వారిని అరెస్టు చేయడంలో ప్రతిభ కనపరచిన అర్బన్ సిఐ చంద్రశేఖర్, ఎస్ ఐలు నరసింహారెడ్డి, అబ్దుల్ జహీర్, పోలీసుకానిస్టేబుల్స్ రామచంద్ర, బర్కతుల్లా, మహేంద్ర నాయుడు, పెంచలయ్య, మహేంద్ర అన్నమయ్య జిల్లా టెక్నికల్ అనాలసిస్ వింగ్ ఇన్చార్జి హెడ్కానిస్టేబుల్ రవిలను ఎస్పీ అభినందించినట్లు డిఎస్పీ తెలిపారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పెట్టినట్లు ఆయన తెలిపారు.

# ప్రణాళిక బద్ధంగా ఆరు సాగునీటి సంఘాలకు ఎన్నికలు

### కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లాలోని ఆరు సాగునీటి సంఘాలకు ఎన్నికలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారు లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆర్డీఓలు, తాసిల్దారులు, నీటిపారుదల శాఖ అధికారులతో ఈనెల 21న నిర్వహించ బోయే సాగునీటి సంఘాల ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ ఈఈ భరత్, సాగునీటి సంఘాల ఎన్నికల ప్రక్రియపై పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ కల్లా ఓటర్ల జాబితా సిద్ధం అవ్వాలని, ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని ఆర్డీవోలు, తాసిల్దార్లను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనబోయే అధికారులకు సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని నీటిపారుదల శాఖ ఈఈని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్డిసి రామసుబ్బయ్య, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహకుమార్ పాల్గొన్నారు.

# క్రీడలు పేరు ప్రఖ్యాతలు సాధిస్తాయి

## సాఫ్ట్ టెన్నిస్ అభివృద్ధికి కృషి చేస్తా :ఎమ్మెల్సీ



పులివెందుల, మేజర్న్యూస్ : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి సాఫ్ట్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలు, ఎంపికలను ఘనంగా కడప జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ప్రతి మనిషి జీవితంలో అంతర్భాగమని మనిషి పుట్టుకతోనే క్రీడలు ప్రారంభి స్తాడని ప్రతి మనిషికి క్రీడలు అవసరమని, క్రీడాకారు లను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు అనేవి ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించి పెడతాయని అన్నారు. తల్లిదండ్రులు తమ ఊరు తమ చదివిన పాఠశాలకు ఎంతో పేరు కీర్తిని సాధిస్తాయని అన్నారు. అలాగే తమ ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట వేశామని ఏడాది నుంచి క్రీడాకారులకు క్రీడా దుస్తులు, చార్జీలు ఉచితంగా అందజేస్తున్నామని అన్నారు .క్రీడా చరిత్రలో ఏదో ఒక గొప్ప మైలురాయి అని కొనియాడారు అలాగే తమ ప్రాంతంలో సాఫ్ట్ టెన్నిస్ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ దివి కొండారెడ్డి విద్యాధర ఈ పాఠశాల కరస్పాండెంట్ భాను ప్రకాష్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి అమ్రుణకుమారి జిల్లా సాఫ్ట్ టెన్నిస్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ప్రవీణ్ కిరణ్, వ్యాయామ ఉపాధ్యాయులు బృందం అలాగే ఫిసికల్ డైరెక్టర్ పి గణేష్ బాబు తర్వాత సాజిద్ తదితరులు పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్సీ విజయతలైనటువంటి జట్లకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. కార్యక్రమం నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన వ్యాయామ ఉపాధ్యాయులు ఎం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రాంతంలో ఎలాంటి క్రీడలైన నిర్వహించేందుకు తాము ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# తిరుమలకు గోవింద స్వాములు పాదయాత్ర



సింహాద్రిపురం, మేజర్న్యూస్ : పంటలు బాగా పండాలని, పల్లెలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సోమవారం సింహాద్రిపురం నుంచి తిరుమల వెంకన్న ఆలయం వరకు మహా పాదయాత్ర వెంకన్న భక్తుల ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా సింహాద్రిపురం గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు హరి ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర నిడువెల్ల, అగ్రహారం అంకాలమ్మ గూడూరు, బలపనూరు, రాయలాపురం మీదుగా పులివెందుల చేరుకుంది. అయాగ్రామల్లో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఉదయం బలపనూరు వద్ద యల్లప్ప శివశంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు అల్పాహారం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం బొగ్గుడుపల్లే చేరుకున్న పాదయాత్ర బృందానికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. దుర్గసాని నాగేంద్ర నాథ్ రెడ్డి కుటుంబసభ్యులు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. రాయచోటి, పీలేరు మీదుగా ఆదివారం పదవ తేదీ తిరుమల చేరుకొని స్వామి సన్నిధిలో పూజలు నిర్వహిస్తామని గోవింద స్వాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు


# ఎమ్మెల్యే మాధవి రెడ్డి ప్రత్యేక పూజలు



కడప ఐటిఐ సర్కిల్, మేజర్న్యూస్: కడప నగరంలోని మృత్యుంజయ కుంటలో గల శివాలయంలో సోమవారం ఎమ్మె ల్యే మాధవి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం తొలి సోమవారం పురస్కరించు కుని అక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషా లతో వర్ధిల్లాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆమె కోదారు. కార్తీకమాసంలో శివుడి దర్శనం కోసం విచ్చేస్తున్న భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి ఆమె సూచించారు. అలాగే కార్తీక మాసం ముగిసే వరకు మిగిలిన సోమవారాలలో కూడా శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి దైవానుగ్రహం పొందాలని మాధవి రెడ్డి కోరారు.

# చక్రాయపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తహసిల్దార్కు వినతి

చక్రాయపేట, మేజర్న్యూస్: చక్రాయపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో చక్రాయపేట మండలం లేకపోవడం బాధా కరమన్నారు. పాత రికార్డులను పరిశీలించి అధికా రులు క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తహసిల్దార్ విజయ్ కుమారికి వినతిపత్రం అందజేశారు. కాలేటి వాగు ప్రాజెక్టును గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని మిగిలిన పనులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు రామచంద్రా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్ సుమన్కుమార్ సీనియర్ నాయకులు భూమిరెడ్డి లక్ష్మిరెడ్డి దశరథ, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.



# సార్.. మా భర్త ప్రాణాలు కాపాడండి...!

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న కొంత మొత్తాన్ని ఆసుపత్రిలో చెల్లించి మా ఆయన చేర్పించామన్నారు. అక్కడ సిబ్బంది మరొకరు వైద్య సేవలు అందించి మీ ఆయనకు నయమైందని పదివేల రూపాయలు చెల్లించి వెళ్లాలని అన్నారు. మీ భర్తకు ఆరోగ్య బాగుపడా లంటే దాదాపుగా 50 వేల నుంచి 70 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని సిబ్బంది వర్గాలు తెలిపారని ప్రస్తుతం మీ ఆయనకు బాగానే ఉందని చెప్పారన్నారు. మా భర్తకు ఇంకా నలతగా ఉందని అని వైద్య సిబ్బందికి తెలిపితే బయటికి వెళ్లి మీ భర్తకు ఎమ్మారై స్కానింగ్ తీయించుకోవాలని దానికి దాదాపుగా పదివేల రూపాయలు ఖర్చు అవుతుందని చేయించుకొని వస్తే చూసి మరల చికిత్స చేస్తామని అంటున్నారని మీరు బయటికి పేషెంటును తీసుకెళ్లి చూపించాలంటే పేషెంట్కి ట్రీట్మెంట్చేశామని పదివేల రూపాయలు చెల్లించిన తరువాతే బయటికి పంపిస్తామని సిబ్బంది చెప్పారన్నారు. నా భర్త తల తిరుగుతున్నది గుండెల్లో నొప్పి వస్తుంది అని చెబుతున్నప్పటికీ వైద్య సిబ్బంది పట్టించుకోకుండా మీ ఆయనకు బాగానే ఉంది ఇక్కడ నుంచి వెళ్ళిపోవాలి అంటున్నారని ఒకపక్క నా భర్త ఛాతిలో నొప్పి అంటూ బాధపడుతుంటే మరోపక్క ఆసుపత్రి సిబ్బంది డబ్బులు కట్టి తీసుకుపోవాలి చెబుతున్నారని, అని ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నది. మా ఆయనకు జరగరానిది జరిగితే మేమంతా వీధిన పడతామని మా భర్తకు సరైన ట్రీట్మెంట్ ఇప్పించి కాపాడాలని వేడుకుంటానన్నారు. మా విషయం సీఎందృష్టికి తీసుకెళ్లి మాభర్తప్రాణాలు కాపాడాలని వేడుకుంటుంది. మా భర్త ఆరోగ్యం నయం చేసుకునేందుకు ఎవరైనా దాతలు ఫోన్ నెంబర్ 7569కు354391 ఫోన్ పే ద్వారా డబ్బులు సహాయం చేసి నా భర్త ప్రాణాలు కాపాడాలని కోరుకుంటున్నాను అని మా విషయం సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి మమ్మల్ని ఆదుకోవాలని ఆమె బాధను వ్యక్తం చేస్తున్నది.

# కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు చేయాలి




రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు స్థానిక అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప జిల్లా అధ్యక్షుడు పందుగోల మణి మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చేయకపోవడం వలన వ్యవసాయ కార్మిక పిల్లల ఫీజులు పెనుబారంగా మారి చదువులు మానేస్తున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. సూపర్ సెక్స్ అమలు కాకపోతే పేదల ఇబ్బందుల ఫాలు అవుతారని వారి ఆవేదన వ్యక్తం చేశారు స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు అందించాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని యువతకు 20 లక్షల ఉద్యోగాలు నిరుద్యోగు లకు నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు తక్షణం చెల్లించాల న్నారు. ఎన్టీఆర్ రైతు భరోసా కింద 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలి మహిళలకు చేయూత పథకం తక్షణం అమలు చేయాలని ఇంటింటికి రక్షత తాగునీటి పథకం అమలు చేయాలి స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు మూడు లక్షల నుండి పది లక్షల వరకు పెంచాలి వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాయితీ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వ మిగులు భూములు పంపిణీ చేయాలి ఎనిమిదో విడత భూ పంపిణీ అమలు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లు పునర్నిర్మాణం చేయాలి ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దళిత గిరిజన అభివృద్ధికి ఖర్చు చేయాలి కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాయచోటి నియోజక వర్గం కార్యదర్శి సిద్దిగాల శ్రీనివాసులు మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సుమిత్రమ్మ సిపిఐ పీలేరు నియోజక వర్గ కార్యదర్శి టి వెంకటేష్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కోడూరు నియోజక వర్గ నాయకులు ఎం.జయరామయ్య మల్లిక వెంకటరమణ ఎం వెంకటరమణ వెలుగు కృష్ణవేణి కళావతి లక్ష్మయ్య రమణయ్య రాజేశ్వరి శివ తదితరులు పాల్గొన్నారు

# ఆ స్థలం వినాయక స్వామి ఆలయానికే చెందుతుంది

## - వన్ టౌన్ సీఐ చాంద్ బాషా



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని నీరుగట్టు వారిపల్లె,రామిరెడ్డి లేఅవుట్ నందు వెలసిన శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి అనుకొని ఉన్న 3అడుగుల స్థలం ఆలయానికే చెందు తుందని ఒకటో పట్టణ సీఐ చాంద్ బాషా స్పష్టం చేశారు.గత కొంతకాలంగా 3 అడుగుల జాగా విషయమై ఆలయ కమిటీకి అనుకుని ఉన్న ఓ ఇంటివారికి వివాదం కొనసాగుతోంది.దీంతో ఆలయ కమిటీ వారు రెవెన్యూ,పోలీసు అధికారులను సంప్రదించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు ఆ స్థలాన్ని సర్వే చేసి రికార్డులు పరంగా ఎవరికి వస్తే వారికి వర్తింపజేస్తామని తెలిపారు.ఈ నేపథ్యంలో సోమవారం సీఐ ఇరువువర్గాలకు సర్దిచెప్పి సమస్యను పరిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆ మూడు అడుగుల స్థలం రికార్డుల పరంగా శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి చెందుతుందని,సర్వే ద్వారా రుజువు చేయడం జరిగిందన్నారు. ఈ స్థలంలో ఇతరులు ప్రవేశించిన,ఆక్రమించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆలయానికి సంబంధించిన స్థలం సమస్యను పరిష్కరించిన వన్ టౌన్ సీఐ,సచివాలయ సిబ్బందికి ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు,పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నదాన సత్రం ప్రారంభం



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్, పార్వతీ పరమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ముక్కా సాయి వికాస్ రెడ్డి శ్రీ స్థంబాల ఈశ్వరయ్య స్వామి దేవస్థానం నందు నూతన అన్నదాన సత్రమును ప్రారంభించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి ఈరోజు పవిత్ర కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా పెనగలూరు మండలం కట్టవారిపల్లి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి నీ దర్శించుకుని అన్నదాన సత్రమును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టిడిపి యువ నాయకులు ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అనంతరం గ్రామ ప్రజలు ఆలయ కమిటీ వారు సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఎన్డీఏ కూటమి నాయకుడు పాల్గొన్నారు.

## 7న మండల సమావేశం

సుండుపల్లె మేజర్ న్యూస్ సుండు పల్లె మండల పరిషత్ కార్యాలయం సభభవనంలో ఈ నెల 7వతేదీన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుధాకర రెడ్డి తెలిపారు. సమావేశానికి మండల పరిషత్ సభ్యులు,సర్పంచ్ లు ,అన్నిశాఖల అధికారులు సమావేశానికి హాజరు కావలెనని తెలిపారు.అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

## పించా ప్రాజెక్టు కుడి కాలువ తూముకు గేటు ఏర్పాటు

సుండుపల్లి మేజర్ న్యూస్ మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీ ఆదినారాయణ రెడ్డి ప్రాజెక్టు కుడి కాలువ తూముకు గేటు బిగించినట్లు ఏ ఈ ఈ నాగేంద్ర నాయక్ తెలిపారు గత కొన్ని రోజులుగా వరద నీరు భారీగా వస్తుండడంతో కాలువలకు నదికి నీటిని విడుదల చేసి రైతుల ప్రయోజనాల దృష్ట్యా నీరు నిల్వ ఉంచేందుకు కోసం గేటు పనులు ముమ్మరం చేసి గేటు బిగించినట్లు ఆయన తెలిపారు దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

సుండుపల్లె మేజర్ న్యూస్ కార్తిక మంగళ స్నానాలు, కార్తికదీపాలు, కార్తిక వత్రాలు, శివనామస్మరణతో కళకళలాడుతున్న శివాలయాలు. ప్రత్యేక అలంకారణంలో దర్శనమిస్తున్న విరుపాక్షేశ్వర స్వామి అలాగే మండల వ్యాప్తంగా ఉన్న శివాలయాల్లో కార్తీక సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి. కార్తీక సోమవారం కావడంతో శివాలయాలకు భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. అలాగే సుండుపల్లి కేంద్రంలో వెలిసిన విరుపాక్షేశ్వర స్వామి శివాలయంలో అధిక సంఖ్యలో భక్తులు అయ్యప్ప స్వామి మాల దరణ చేశారు. అనంతరం మధ్యాహ్న సమయంలో అయ్యప్ప స్వామిల కు గోవింద స్వాములకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

## రైతులు తార్పాలిన్ పట్టలు సద్వినియోగం చేసుకోవాలి

వీరబల్లి, మేజర్ న్యూస్ వీరబల్లి మండలంలోని రైతులు తార్పలిన్ పట్టలు సద్వినియోగం చేసుకోవాలని మండల వెలుగు ఏపీఎం ఖాదరవల్లి సోమవారం తెలిపారు ఆయన సోమవారం వివేకానంద ఉన్నత పాఠశాల ఆవరణంలో వీరభద్ర రైతు సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. విధులు బాధ్యతలు ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణ తో పాటించాలని ఆయన అన్నారు వ్యవసాయ పెట్టుబడులకు మండల సమాఖ్య బ్యాంకులు ఇతర సంస్థల నుండి విరివిగా రుణాలు తక్కువ వడ్డీతో ఇప్పిస్తున్నామని తెలిపారు.

# ఏపివిబిఎస్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

## - వాల్మీకి/బోయల ఎస్టీ జాబితా సాధనే అంతిమ లక్ష్యం




మదనపల్లె,మేజర్ న్యూస్ : వాల్మీకి/బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సమాజ్ రాష్ట్ర కోర్ కమిటీ కన్వీనర్ నాగినేని గోవింద్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏపివీబీఎస్ నూతన కమిటీని నాగినేని గోవిందు,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్లికార్జున ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన బోయలను ఎస్టీలుగా చేరుస్తామని మాయ మాటలు చెబుతున్నారే తప్ప ఇంతవరకు ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేయలేదని మండి పడ్డారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులకు ధ్రువపత్రాలు అందజేశారు.

**ఎన్నికైన నూతన కమిటీ**

జిల్లా గౌరవాధ్యక్షులు తలారి శ్రీనివాసులు,కొత్తూరు చిన్న రెడ్డెప్ప,వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మనపల్లి లక్ష్మన్న,ప్రధాన కార్యదర్శిగా చెన్నం వెంకట్రమణ,కార్యదర్శులు పారేసు రాజ్ గోపాల్, మేకల లక్ష్మినారాయణ,పారేశి రెడ్డి భాస్కర్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ కోట రమణ,జిల్లా అధికార ప్రతినిధి కొటుకు శేఖర్,టౌన్ ప్రెసిడెంట్ బర్రా లక్ష్మిపతి,మండల ప్రెసిడెంట్ నాగినేని మల్లికార్జున,రామసముద్రం మండల ఉపాధ్యక్షులు సత్రం కదిరప్ప,మదనపల్లె నియోజకవర్గ అధ్యక్షులు పూర్రా ప్రసాద్, మండల వైస్ ప్రెసిడెంట్ కొత్తేరు శ్రీనివాసులు, మండల కార్యదర్శి పిల్లి కృష్ణమూర్తి ఎంపికయ్యారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు వ్యక్తి మృతి



కలికిరి మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కలికిరి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు కథనం మేరకు సోమ వారం తెల్లవారి వాయల్పాడు మండలం, గండబోయనపల్లి గ్రామం, కొండ కింద మేకలవారి పల్లికి చెందిన కోళ్ళ రెడ్డప్ప(40) అనునతను ఆవుల వ్యాపారం నిమిత్తం మేకల వారి పల్లి నుంచి ద్విచక్ర వాహనంపై కలకడ వైపు వెళుతుండగా తెల్లవారి 04.15 గంటలకు, కలికిరి మండలం, మర్రికుంటపల్లి గ్రామం, గజ్జలవారిపల్లి సమీపంలో గల ముస్లిం శ్మశాన వాటికి వద్ద కలకడ వైపు నుండి కలికిరి వైపు అతివేగంగా వస్తున్న కారు డీ కొనగా కోళ్ళ రెడ్డప్ప కింద పడి తీవ్ర గాయాలు పాలయ్యాడు. అదే సమయంలో అటుగా వెళుతున్న స్థానికుల సమాచారం మేరకు, కోళ్ళ రెడ్డప్ప భార్య కోళ్ళ మమత, బంధువులు ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకొని, గాయపడిన కోళ్ళ రెడ్డప్పను కలికిరి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొనివెళ్ళారు. కోళ్ళ రెడ్డప్ప కు తగిలిన బలమైన రక్త గాయాలతో కొలుకోలేక అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించినారు. ఈ విషయంగా కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఉత్తర్వ్యు మేరకు హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కారు తోలిన వ్యక్తి సుండుపల్లి మండలం కు చెందిన రవీంద్ర నాయుడుగా పోలీసులు గుర్తించారు, మృతుడు కోళ్ళ రెడ్డప్ప కు భార్య, కూతురు మరియు కొడుకు ఉన్నారని, ఆయన ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న కొండకింద మేకలవారిపల్లి గ్రామంలో విషాదచాయాలు నెలకొన్నాయి.

## నిర్మాణాలలో తాజా పద్ధతులు,ప్రమాణాలపై దృష్టి సారించాలి

కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు సివిల్ ఇంజనీరింగ్ విభా గము వారు సోమవారం నిర్మాణంలో నాణ్యత నియంత్రణపై గెస్ట్ లెక్చర్ ను నిర్వహిం చారు.ముఖ్య అతిధిగా క్లోడీ డయాస్,మేనేజర్,శోభా లిమిటెడ్,బెంగళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో తాజా పద్ధతులు మరియు ప్రమాణాలపై అధ్యాపకులు మరియు విద్యార్థులను దృష్టి సారించాలని ఆయన అన్నారు.ముఖ్యంగా నిర్మాణ నాణ్యత నిర్వహణలో నాణ్యత నియంత్రణ,వినూత్న పద్ధతులు,మన్నిక,సామర్థ్యాన్ని పెంచే ఉత్తమ అభ్యాసాలను తెలుసుకోవాలని,వేగంగా విస్తరిస్తున్న నిర్మాణ రంగంలో,ఒక ప్రాజెక్ట్ యొక్క భద్రత,మన్నిక మరియు విజయం కోసం అధిక నాణ్యత ప్రమాణాలను నిర్వహించడం చాలా అవసరమన్నారు.ప్రాజెక్ట్లు సకాలంలో, బడ్జెట్లో పూర్తయ్యేలా మరియు అవసరమైన అన్ని భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చేయడంలో నిర్మాణంలో నాణ్యత నియంత్రణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నివాస గృహాల నుండి వాణిజ్య భవనాల వరకు మరియు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల నుండి పారిశ్రామిక అభివృద్ధి వరకు,సమర్థవంతమైన నాణ్యత నియంత్రణ చర్యలు ఉన్నతమైన ఫలితాలకు,ఖాతాదారుడు (క్లయింట్) సంతృప్తిని పెంచడానికి మరియు నిర్మాణ సంస్థలకు మెరుగైన ఖ్యాతిని కలిగిస్తాయన్నారు.ముఖ్యంగానేటి నిర్మాణ పరిశ్రమలో,నాణ్యత నియంత్రణను తనిఖీ చేయడానికి గ్రౌండ్ నుండి నాణ్యతకు ప్రాధాన్యతనివ్వాలి. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ సోను కుమార్ గుప్తా,డాక్టర్ ప్రియమ్ నాథ్ భౌమిక్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీపిపిలో ఖాళీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి


## ఆర్టీ పి పి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలి : సిపిఐ కార్యదర్శి గాలి చంద్ర




యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు లో ఖాళీ ఉద్యోగాలకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇచ్చి భూములు కోల్పోయిన వారికి 50 శాతం ఉద్యోగాలు కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు సోమవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆర్టిపిపి భూనిర్వాసులకు ఉద్యోగాలు కల్పించాలని రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టిపిపి నిర్మాణం కోసం భూములు కోల్పోయిన వారికి 50శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 98 లో ఉన్నా ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఆర్ టి పి పి లో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ ( జెపిఎ ) లు 300 పైగా ఖాళీలు ఉన్నా నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు 2011నుండి ఇప్పటివరకు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు కొంతమందిని కాంట్రాక్టు ఉద్యోగులుగా చేర్చుకొని చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని ఇంకా అనేకమంది భూ నిర్వాసితులు ఎటువంటి ఉద్యోగం ఉపాధి లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. భూములు కోల్పోయి ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాల చుట్టూ కోర్టుల చుట్టూ అధికారుల చుట్టూ తిరిగి జీవితం కాలమే వృధా అవుతున్న ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు లేని పక్షంలో ఆర్ టి పి పి ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వి సుబ్బారెడ్డి , జిల్లా కార్యవర్గ సభ్యులు వి గంగా సురేష్, పి చంద్ర శేఖర్, యర్రగుంట్ల మండల నాయకులు రమణ, నాగేంద్ర ,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ సమస్యలను పరిష్కరించాలి

## కామనురు శ్రీనివాసులురెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని సిఐటి జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసరెడ్డి తెలిపారు సోమవారం వీఆర్ఏల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కే ఉమా మహేశ్వర నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తాసిల్దార్ కార్యాలయం ఎదుట వినతి పత్రాలు ఇవ్వాలని పిలువ ఇవ్వడం జరిగింది అందులో భాగంగా కమలాపురం మండలంలోని తాసిల్దార్ శివరాం రెడ్డి కి సంఘం గౌరవ అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం వారి మాట్లాడుతూ ఈ సమస్యలు పరిచయం పరిష్కరించాలి వారు త్వరగా తాసిల్దారు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందనారు వారి సమస్యలు రాష్ట్రంలో గత మే నెలలో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీఆర్ఎల సమస్యలు పరిష్కారం అవుతాయని, గత ఎనిమిది ఏళ్లుగా జీతాలు పెరగక అవస్థలు పడుతున్న వీఆర్ఎలకు నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా పే స్కేల్ జీతాలు చెల్లిస్తారని ఆయన తెలిపారు, జిల్లా వ్యాపితంగా ఖాళీగా ఉన్న వీఆర్, అటెండర్ వాచ్మెన్ రికార్డిస్టెంట్ తదితర ఖాళీ పోస్టులు భర్తీచేసి ఏళ్ల తరబడి ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్ఎలకు న్యాయం జరుగుతుందని, నామినీలను వీఆర్ఎలుగా గుర్తిస్తారని ఎన్నో ఆశలతో వీఆర్ఎలు ఎదురుచూస్తున్నారు. వి అర్ ఎ ఆశలు నెరవేర్చకపోగా, నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఎ ల పై అదనపు పనిభారం రోజురోజుకు మోపుతూ వీఆర్ఎలను మానసికంగా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నది. బలవంతంగా నైట్ డ్యూటీలు చేయిస్తున్నారు. ఏ విధమైన భద్రత, రక్షణ సౌకర్యాలు కల్పించకుండా వెట్టిచాకిరీ చేయిస్తున్నారు. పైగా అక్రమ ఇసుకను అడ్డుకునేందుకు, మరియు రైస్ మిల్లుల వద్ద అదనపు డ్యూటీలు వేస్తున్నారు. బలవంతంగా డ్యూటీలు చేయిస్తున్నారు కానీ భద్రత గురించి పట్టించుకోవడం లేదు, టిఏలు డిఏలు కూడా చెల్లించడంలేదు. వీఆర్ఎల విధివిధానాలకు తిలోదకాలిచ్చి ఈ రకంగా అదనపు పని భారం మోపటం చట్ట విరుద్ధం. కనుక వెంటనే ఇటువంటి అదనపు పని భారం నుండి వీఆర్ఎలను మినహాయించాలని కోరుతున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ రాజేష్ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూముల్లోకి రస్తావెంటనే ఏర్పాటు చేయాలి

## ముద్ధంవారిపల్లె దళితులు వినతి పత్రంతో డిమాండ్



కలసపాడు మేజర్ న్యూస్ : మండలంలోని పిడుగుపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని ముద్దంవారిపల్లె గ్రామ దళితులు తమ వ్యవసాయ భూముల వద్దకు వెళ్లేందుకు రస్తా లేకుండా భూస్వాములు అడ్డుకుంటున్న సందర్భంలో దళితులు తమ గోడు అధికారులకు తెలుపు కున్నప్పటికి భూస్వాములు, రాజకీయ నాయకులు అడ్డు కుంటున్నందున తమ సమస్యకు పరిష్కారం కోసం దళిత వాడకు చెందిన యువకులు కొందరు తమ గోడు అధికారులకు తెలుపు కొనుటకు కుస్తీ పట్టి మండల అధికారుల చుట్టూ తిరుగుతూ ఉంటే ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న సందర్భంగా తమ గోడు వెళ్లబోసు కునేందుకు రాజదాని మెట్లు ఎక్కడం మొదలెట్టారు. కలసపాడు మండలం పిడుగు పల్లి గ్రామ పంచాయతీ ముద్దంవారిపల్లి గ్రామానికి చెందిన దళితులు శంఖవరం రెవిన్యూ గ్రామ పొలం లో సర్వే నెంబర్. 30 ,31,8,9,2795,2,4 వరకు రస్తా కుంట కట్ట నుండి 4 వ సర్వే నెంబర్ వరకు పై తెలిపిన భూములకు రస్తా కేటాయించాని జిల్లా కలెక్టర్ గారికి మరియు బద్వేల్ ఆర్డిఓ మరియు కలసపాడు తాసిల్దార్ కు మనవి చేసుకున్నారు. సదరు భూములలో గ్రామస్తులకు అందరికీ హక్కు ఉన్నప్పటికీ పై తెలిపిన భూములనూ నాలుగు భాగాలుగా కొలతలు వేసి నాలుగు లెటర్ లు గా విభజించాలని వారు కోరారు. త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తామని మండల తాసిల్దార్ మధురవాణి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సిపిఐ మండల కార్యదర్శి జాకబ్, దళిత నాయకులు సగిలి ప్రాన్సిస్, సగిలి గురయ్య,గంగిపోగు వెంకటయ్య సిపిఎం మండల కార్యదర్శి గురవయ్య ముద్దం వారి పల్లె ఎస్సీ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా..రైతుల ఆందోళన



వేంపల్లె మేజర్‌న్యూస్: పాపాఘ్నినదికి కొందరు గర్భగోష మిగులుస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఉచిత ఇసుకను సాకుగా చూపి ఇసుకను సొమ్ము చేసుకుంటున్నారు. పాపాఘ్నినది నుంచి కొందరు విచ్చలవిడిగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. దీంతో రైతులు, ప్రజలు సోమవారం ఆందోళన బాట పట్టారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక తవ్వకాలతో నదిలో గుంతలు ఏర్పడ్డాయి. భూగర్భ జలాలు అడుగంటి సాగు, తాగు నీటికి ఇబ్బందులు పడే అవకాశం ఉందని రైతులు, ప్రజలు ఆవేదన చెందుతున్నారు. విచ్చలవిడిగా ఇసుక తరలించడం వల్ల తమ భూములు కోతకు గురై అవకాశం ఉందన్నారు. రైతుల ఆందోళనతో ఇసుక ట్రాక్టర్లు పాపాఘ్నినదిలో ఆగిపోయాయి. పోలీసులు ఇసుక ట్రాక్టర్లను స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి అప్పగించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని, పాపాఘ్ని నది నుండి ఇసుకను ఎవరూ తరలించ కూడదన్నారు. ఇసుక రీచ్ ల నుంచి ఇసుక తీసుకెళ్లాలని తెలిపారు. ఇసుక అవసరం ఉన్న వారు నందిమండలం వద్ద ఉన్న కొత్తూరు రీచ్ నుంచి తెచ్చుకోవాలని ఆదేశించారు.

# అబ్దుల్ కలాం లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్.నారాయణరెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్ : మిద్దెల గ్రామానికి చెందిన సంఘ సేవకుడు నారాయణరెడ్డి గత 30 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకునికి విజయవాడలోని గాంధీ నగర్ లో ఉన్న అనంతరాయ గ్రంథాలయం నందు తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ యూవీ రత్నం దక్షిణ భారతదేశంలో స్వచ్ఛందంగా సేవ చేసేటువంటి కళాకారులు మరియు సామాజిక కార్యకర్తలను అందరిని అవార్డ్స్ తో సత్కరించారు. ఇందులో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు కి మాజీ మాజీ రాష్ట్రపతి భారతరత్న అబ్దుల్ కలాం పేరు మీద లైఫ్ టైం అచీవ్ మెంట్ తో నిన్నటి రోజు ప్రశంసా పత్రం మెమెంటో గజమాలతో ఘనంగా సత్కరించారు అనంతరం సంస్థ వ్యవస్థాపకులు మాట్లాడుతూ అనాధ శవాలకు అంత్యక్రియలు పేద పిల్లలకు ప్రజల యొక్క ఆర్థిక సహాయంతో విద్యకు తోడ్పాటు అందించడం ప్రకృతి బాగు కోసం చెట్టు నాటడం తదితర సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నటువంటి వ్యక్తికి మా చేతుల మీదుగా సన్మానించడం చాలా ఆనందంగా ఉందన్నారు. బి యస్ నారాయణ రెడ్డి సంఘ సేవకులు మాట్లాడుతూ నన్ను గుర్తించి అబ్దుల్ కలాం పేరుమీద అవార్డుతో సత్కరించినందుకు యు వి రత్నం కు ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు అవార్డు వచ్చినందుకు స్నేహితులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు ధన్యవాదాలు నారాయణరెడ్డి కి తెలిపారు.

# రైతు దేశానికి వెన్నుముక

### రైతు రాజుగా బతకాలన్నది చంద్రబాబు లక్ష్యం – చదిపిరాళ్ల చెరువు నుంచి ఆయకట్టు కాలువలకు నీరు విడుదల

### రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : రైతు దేశానికి వెన్నుముక అటువంటి రైతు సంక్షేమమే మా లక్ష్యం అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అన్నారు, నియోజకవర్గంలోని కమలాపురం మండలం చదిపిరాళ్ల చెరువు నుంచి ఆయకట్టు కాలువలకు అధికారులతో కలిసి సోమవారం నీరు విడుదల చేసిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నుముక లాంటి రైతు బాగుంటేనే ప్రజలకు ఆహారం దొరుకుతుందని అన్నారు, రైతుల అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ కూటమిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నార న్నారు, నియోజకవర్గంలోని రైతుల అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తామన్నారు, ఇటీవల ప్రకటించిన కరువు జాబితాలో మన జిల్లాను కూడా చర్చాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాను అని తెలిపారు, ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలని కూడా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లనని నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందే విధంగా చూస్తానన్నారు, నియోజకవర్గంలోని అన్ని చెరువులు నింపడమే నా లక్ష్యం, చెరువులకు నీరు నింపడంతో అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు సాగు తాగు నీరు అంద జేయాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నారు, ఇటీవలే జి ఎన్ ఎస్ ఎస్ కాలువ నుంచి పాపఘ్ని నదికి – నీరు చేరడంతో చదిపిరాళ్ల చెరువుకు నిన్న తర్వాత ఆ నీరు అలుగు ద్వారా కమలాపురం చెరుకు ఆ నీరు చేరుతుందని ఆయన తెలిపారు, నేడు చదిపిరాళ్ల చెరువు నుంచి ఆయకట్టు రైతుల పంట కాలువలకు నీరు విడుదల చేశామని నీటిని వృధా చేయకుండా పంటలకు ఉపయోగించుకోవాలన్నారు, రైతులు నిరులేక పంటలు పండించలేక వారి పరిస్థితి దయనీయంగా మారిందని వీటిని అధికమించాలని ముందస్తు ప్రణాళికతో ప్రభుత్వం వస్తూనే అధికారులతో చర్చించి కలెక్టర్ సహకారంతో జి ఎన్ ఎస్ ఎస్ గాలేరు నగరి సుజల స్రవంతి కాలువ నీరు డై వర్షన్ వాటర్ తో ఈ రోజు నీరు నాలుగు మండలాల చెరువుకు నీటిని నింపడం జరుగుతుంది అన్నారు, దీని ద్వారా కమలాపురం నియోజకవర్గం పాడి పంటలతో ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు, ఇంకా వీరపునాయిని పల్లి, పెండ్లిమర్రి, చింతకొమ్మదిన్నె మండలాలకు కూడా నీటిని ఉపయోగించుకునే అవకాశం ఉందని ఆ మండలాలకు నీరు అందే విధంగా కృషి చేస్తానన్నారు, కమలాపురం నియోజకవర్గంలోని వీరపునాయినిపల్లి, మండలం సమీపంలో సర్వరాయ సాగర్ నిర్మించారని అప్పటి ప్రభుత్వం నాయకులు వారి స్వార్థం కోసమే ఆ పనులను పూర్తి చేయలేదన్నారు, ఆ పనులను పూర్తి చేయాలని గతంలో ఆందోళన కూడా చేశామని ఆయినా వారు స్పందించలేదన్నారు, అయితే ప్రస్తుతము కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని 2025 ఆగస్టు లోపు సర్వరాయ సాగర్ పనులు చేపించాలని అధికారులను కోరుతున్ననని కాంట్రాక్టర్ ఎవరున్నా తమకు అభ్యంతరం లేదని పనులు జరగడం ముఖ్యమని తెలిపారు, అధికారులు కాంట్రాక్టర్లతో పనులు పూర్తి చేయించాలన్నారు, అతి తక్కువ ఖర్చుతోనే కమలాపురం నియోజకవర్గం సస్యశ్యామలం కాడమే కాకుండా కడపకు కూడా నీరు ఇచ్చే అవకాశం ఉందని అధికారులను పరిశీలించాలన్నారు, అనంతరం చదిపిరాళ్ల శివాలయంలో కార్తీక సోమవారం పురస్కరించుకొని శివాలయంలో స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాసులు, ఎస్సీ మల్లికార్జురెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, తాసిల్దార్ శివరామిరెడ్డి, టిడిపి నాయకులు వాసుదేవరెడ్డి ఖాదర్ భాష, రాఘవరెడ్డి, కంకర సుబ్బారెడ్డి ,రఘురాం రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి మల్లేష్ రాయల్ దివాకర్ రెడ్డి ,మస్తానయ్య, రాజారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, సర్పంచి నాగరత్నమ్మ, రామ కృష్ణారెడ్డి, జంపాల నరసింహారెడ్డి ,మహేశ్వర్ రెడ్డి ,గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు నైజం

### ఐదు నెలల్లోనే టిడిపి ప్రభుత్వం వైఫల్యం

### మాజీ ఎమ్మెల్యేలు పి.రవీంద్రనాథ్ రెడ్డి, టిజెఆర్ సుధాకర్ బాబు




కడప సిటి మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేయడమే తెలుగు దేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నైజమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కమలా పురం మాజీ ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టిజెఆర్ సుధాకర్ బాబు లు అన్నారు సోమవారం నగరంలోని ఆపార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు ఐదు నెలల్లోనే టిడిపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను వంచించాడని చెప్పారు తన టిడిపి ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ కావడంతో ప్రజల దృష్టిని మల్లించ డానికి తిరుపతి లడ్డు ప్రసాదం పై రాద్ధాంతం చేశారని విమర్శించారు తన రాజకీయ లబ్దికోసం వెంకటే శ్వర స్వామిని కూడా వాడుకు న్నారని నిప్పులు చెరిగారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ల పథకాలు నిర్వీర్యం అయ్యాయని మండిపడ్డారు ప్రతి పథకం వెనుక చంద్రబాబు కుట్ర కోణం దాగి ఉంటుందని చెప్పారు తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రుషి కొండమీద అంతర్జాతీయ సౌకర్యాలతో టూరిజం కార్యాలయంను నిర్మాణం చేస్తే జగన్ మోహన్ రెడ్డి సొంత భవనమని ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చారని అన్నారు చంద్రబాబు తన వైఫల్యాలను కప్పి పుచ్చు కొనేందుకే ఇప్పుడు మల్లీ రుషి కొండను తెరపైకి తెచ్చారని ధ్వజమెత్తారు పథకాల్లో కోతలు పెడుతూ లక్షల మంది లబ్ధిదారు లకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు చంద్రబాబు 14 సంవత్సరాలు ముఖ్య మంత్రి గా ఉండి రోడ్లు కూడా వేయలేదని చెప్పారు ఏనాడూ సొంతంగా ఎన్నికల్లో పోటీ చేసే దమ్ము లేదని ఎద్దేవా చేశారు రాబోయే ఎన్నికల సమయానికి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు పోతామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఓటును సద్విని యోగం చేసుకునే విధంగా పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్ణయాత్మక ప్రణాళికలు రూపొం దిస్తు న్నామ న్నారు ఈ సమా వేశంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, పులి సునీల్ కుమార్,వెల్లాల రామకృ ష్ణారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్, వెంకటేశ్వ ర్లు,బి య్యాల లారెన్స్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన సూపర్ సిక్స్ ఆమలు చేయాలి

### సి.సుబ్రమణ్యం, పగడపూల మల్లికార్జున



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేసి వ్యవసాయ కార్మికు లను ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం, ఉప ప్రధాన కార్యదర్శి పగడపూల మల్లికార్జున లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర హామీలను కూడా తక్షణమే అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా సమితి అధ్వర్యంలో సోమవారం ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో ఇన్చార్జి కలెక్టర్ ఆదితి సింగ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లికి వందనం అమలు చేయకపోవడం వల్ల వ్యవసాయ కార్మికుల పిల్లల ఫీజులు పెనుభారంగా మారి చదువులు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో గ్రామాల్లో, పట్టణాల్లో నివసిస్తున్న పేద ప్రజానికానికి ఎంతో కొంత కుటుంబాలకు ఆర్థిక సహాయం తోడువుతుందని చెప్పారు సూపర్ సిక్స్ హామీలు అమలు కాకపోవడంతో పేదలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారాన్నారు. ఇందులో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మునీంద్ర, శ్రీను, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### సిపిఐ సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు



కమలాపురం, మేజర్‌న్యూస్: రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు సోమవారం సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు 20,000 పెట్టుబడి సహాయం అంది స్తామని ప్రకటించామని తెలిపారని అన్నారు గత ప్రభుత్వం విధానాల వల్ల మన రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబం పై సుమారు రెండు లక్షల 45 వేల రూపాయల రుణం ఉన్నది ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాలలో కరువు పరిస్థితి మరోపక్క వర్షాలు పడడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఈఖరీఫ్ సీజన్లో సుమారు వేల ఎకరాలలో పంటలు నష్టపోయారని తెలిపారు రవి సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న దశలో మీరు ప్రకటించిన రైతులకు 20 వేల రూపాయలు పెట్టుబడి సహాయం ఇచ్చి ఆదుకోవాలి తెలిపారు గతంలో అనేక సంవత్సరాలుగా చెరువులు ఆక్రమణలకు గురై కనీస మరమ్మతులకు నోచుకోలేదు చెరువులు పునర్జీవనానికి తమరు దృష్టికి సాధించగలరు పాడి పరిశ్రమ పేదలకు పశువులు కొనుగోలు దానా మందు కొనుగోళ్లపై సబ్సిడీలు అందించి . ఇన్సూరెన్స్ సౌకర్యం గోకులాలు ఏర్పాటు పశువుల మేత కోసం బంజరు భూములు కేటాయింపు వ్యవసాయ కూలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాయితీలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని గ్రామ కార్యదర్శికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు రెడ్డయ్య రమణ రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి శ్రీనిధి డెయిరి పార్లర్

### డైరెక్టర్ ఆర్.బి. నాగసాయి

కడప, మేజర్‌న్యూస్ : కడప నగరంలో మసాయిపేట సర్కిల్ వద్ద శ్రీనిధి డైయిరి పార్లర్ ప్రాచీస్ శివధనదీపక్ మిల్క్ పార్లర్ ను ఎమ్మెల్యే మాధవి సోమవారం ప్రారంభించారు.అనంతరం శ్రీనిధి పార్లర్ డైరెక్టర్ ఆర్. బి. నాగసాయి మాట్లాడుతూ కడప జిల్లా లోనే ప్రొద్దుటూరు వారి శ్రీనిధి డెయిరి పార్లర్ ఎంతో పేరుగాంచిన పార్లర్ గుర్తింపు పొందినదని తెలిపారు.మా శ్రీనిధి పార్లర్ లో పాలు,పెరుగు,మజ్జిగ, నెయ్యి,పన్నీరు, లస్సి, ఐస్క్రీమ్, స్వచ్ఛమైన పాల తయ్యారు చేస్తాన్నారు. సరసమైనా ధరలకు దొరకును అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ బి. వెంకటేశ్వర్,ప్రాంచిస్ ఓనర్ చిన్న,సిబ్బంది పాల్గొన్నారు.